A DESCRIPTIVE CATALOGUE
OF THE
TELUGU MANUSCRIPTS
IN THE
GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

By
SRI T CHANDRASEKHARAN, M A , L T ,
Curator, Government Oriental Manuscripts Library, Madras,

(*Prepared under the orders of the Government of Madras*)

Vol XIII—History
(D Nos 2593 to 2657)

PRINTED BY THE SUPERINTENDENT
GOVERNMENT PRESS
M A D R A S
1951

Price, Rs

INTRODUCTION.

This is in continuation of the 12th volume in the series of Descriptive Catalogue of Telugu Manuscripts The numbering and pagination adopted in this 13th volume are in continuation of the previous volume Descriptions of historical manuscripts and kaifiats are included in the present volume

The attention of the scholars is invited to the following important and valuable collections described in this volume

D No 2594—ĒKAŚILĀNAGARAVṚTTĀNTAMU

This is a prose work which deals with the history of Kākatīyas who ruled over the Āndhra Empire This has not been printed so far

D No 2597—KARANĪKŌDBHAVAMANJARI

This is a poetical work of merit relating to the origin of Karanams, Gōparāju Rāmapradhāni got the *Karanikam Rights* which were formerly enjoyed by the Viśvakarma (Goldsmith caste), granted to Niyōgi Brahmins in the time of Ganapati, who belonged to the family of Gajapati the then ruler of the country The author Ūre Vīrabhadrakavi has dedicated this work to K M Gōpāla Krsnamachetty, the author of the Kurnool District Manual

D No. 2612.

JAGANNĀTHASTHALA VṚTTĀNTAMU

This is a Telugu rendering in prose of the ‘ Mādalāpanji ” of Oriya It mainly describes the religious functions and the sacred festivals relating to Jagannāthaswāmy of Pūri and the greatness as a place of pilgrimage.

D No 2629
NALLANDIGALVAMŚAMUVĀRI PRAŚAMSA

This long śīsa mālika which goes in the name of Ayyavārayya describes mainly historical events relating to the restoration of the deity of Ranganātha in Śrīrangam Ayyavārayya belonged to Nallandigal family and was the son of Tirumalācārya He had three brothers, namely, Śēsarya, Venkatarāghavācārya and Kastūri Rangamantri who served under Cokkanāthanāyaka of Madhura

D No 2637—MAHĀRĀJACARITRA VYĀKHYA

This is a genealogical account of Mākarāju family of Kārvētinagar from Rāja Rāju down to Kumāra Rāma bhadra Rāju to whom this work in five ullāsas has been dedicated The author Kavisārvabhauma Śrinivāsa Kavi is a descendant of Jagannāthaguru

Government oriental Mss. Library
21st January 1951

T CHANDRASEKARAN M A ,L T ,
Curator

AUTHOR INDEX

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

VOLUME XIII

No 2593 అరియలూరు పాళేగరు కైఫీయతు

ARIYALŪRUPĀLĒGARU KAIFIYAT

Substance, paper Size 12¼ × 7¾ inches Pages, 25 Lines 19 on a page character, Telugu condition fair, Appearance old Mode of writing fair but not free from mistakes

Begins on fol 106 *b* of the manuscript described under D No 1737 Complete

This is a chronicle of events which led to the founding of Ariyalūr city by Nayanārs of Ānegondi in the Vidyānagara kingdom

Beginning

కైఫియతు పాళేగరు అరియల్లూరు మాళవరాయల సంస్థానం తిరుచ్చినాపల్లి వగైరా జాతి వన్నియకులం అయిన పల్లెవారు పల్లి, పడయాచి, వొడయారు, నయినారు, ఇట్లా పేర్లుగల జాతిలో నయినారు అనేవారి వంశసంగతి

End

ఆళ్ల, కంబులు, నూవు, కందులు, ఉద్దులు, పెసలు, జొన్నలు, తమిదెలు—ఈ ధాన్యం పండును అడవి విస్తారంగా ఉంతును వెలగపండ్లు కద్దు ఈ కైఫీయతు వ్రాయించినది అరియల్లూరి పాళేగరు కార్యస్థుడు కొమారస్వామి పిళ్లె చెప్పిన ప్రకారం వ్రాసినది. నిట్టలనాయన

(విషయ వివరణము)—

సమగ్రము వ్రాంత మంచిది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇది విద్యానగరపు రాజ్యములోని యానెగొంది దగ్గఱనున్న నగరమునుండు నయినారు జాతివారు విద్యానగర ప్రభువుల యనుజ్ఞచే దక్షిణదేశమున అరియల్లూరనెడు పట్టణము నిర్మించికొని రాజ్యముచేయుట మొదలగు చరిత్రాంశములగల కైఫియతు.

No 2594 ఏకశిలానగర వృత్తాంతము

ĒKAŚILĀNAGARAVṚTTĀNTAMU

Substance, paper Size 12¼ × 7¾ inches, Pages 140 Lines 20 on a page Character Telugu, condition fair Appearance old Mode of writing good but not free from mistakes

Begins on fol 180 *a* of the manuscript described under D No 551 Complete

This is a legendary of Kākatiyās in prose They ruled over the Āndhradēśa with capital at Warrangal

Beginning

కైఫియతు అనుమకొండ ఇందుకు ఆగ్నేయం రెండు పన్నాలు ఒరంగల్లుకు ప్రతి నామమైన ఏకశిలానగరంయొక్క వృత్తాంతము

అభినవజంబూద్వీపమునకు దక్షిణం వారాశి శ్రీశైల క్షేత్రమునకు ఇరువైయోజనములు కృష్ణా, గోదావరీ మధ్యె కృష్ణానదికి ఉత్తరము పదహారు యోజనము గోదావరీ నదికి దక్షిణం ఆరు యోజనంబులు గోలకొండ దుర్గానకు ఈశాన్యం తొమ్మిది యోజనంబులు తెనుగు దేశంబున హిడింబాశ్రమంబైన మడికొండకు ఈశాన్యం క్రోశత్రయమున హనుమాద్రి అనే వక పర్వతంబు గలదు అందుకు అనుమకొండ అనే సాధారణ నామం కలిగినది అందుకు క్రోశద్వయం ఈశాన్యభాగంబున కోటలు కొమ్మలు కొమరైన

End

అన్మకొండ పడమర ౩ పన్నులు మడికొండ హిడింబాశ్రమము అక్కడ దేవాలయాలున్నా కలవు ఈ వూరు దేశాయి వక దోచినారు గనుక ఆ వూరు చూచేటందుకు కాలేదు. ఇదిగాక అక్కడక్కడ ప్రాచీన దేవాలయాలు కలవు అని జనులు వాడుతున్నారు అయితే ఈ దేశంలో చోరభయాలున్నా, జమీందార్ల వుపద్రవం మెండు గనుకనున్నా మన వెంబడి సిబ్బంది లేదు కాబట్టి పోయి చూచేటందుకు కాలేదు

రాజుల వంశక్రమము

౧ ఎరుకదేవరాజు, ౨ శ్రీమద్భీమరసు, ౩ కాకతి రాజులు, ౪ విష్ణువర్ధనుడు ఇతని కొడుకు, ౫ నందుడు ఇతని కొడుకు, ౬ విజయపాలుడు ఇతనికి, ౭ సోమదేవరాజు, ఇతనికి, ౮ మాధవవర్మ ఇతనికి, ౯ పద్మసేనుడు ఇతనికి, ౧౦ వెన్నమరాజు ఇతనికి, ౧౧ పోరంక వెన్నుడు ఇతనికి, ౧౨ వెండిగుండమరాజు

(వి వి)—

సమగ్రము. వ్రాలు మేలైనవి తప్పులతడక. శైథిల్య గ్రంథపాతములు లేవు

ఓరుగల్లు రాజధానిగా నాంధ్రదేశమెల్లc రిపాలించిన కాకతీయచక్రవర్తుల చరిత్ర వచనరూపముగా వర్ణింపcబడినది ప్రతాపచరిత్రమని సిద్ధేశ్వర చరిత్రమని నామములు గల ద్విపద గ్రంథమునుబట్టి యిది పుట్టినదై యుండవచ్చును

No 2595 కదంబరుగుడి కదంబవనేశ్వరస్థల మాహాత్మ్యము

KADAMBARUGUDI KADAMBAVANĒŚVARA ŚTHALAMĀHĀTMYAMU

Substance, paper Size, 12¼ × 7⅜ inches Pages, 3 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing good but not free from mistakes

Begins on fol 88 *b* of the manuscript described under D No 1737 Complete

A treatise on the greatness of Kadamba Vanēswarulu in the village of Kadambangudi in Vittukaṭṭi taluk, Tiruchirāpally district

Beginning

క్షేత్రము తిరుచ్చినాపల్లి సుబా ఇలాకా విట్టుకట్టి తా॥ కదంబరుగుడి కదంబ వనేశ్వరుల స్థలమాహాత్మ్యం ॥

పూర్వం బ్రహ్మదేవుడు స్రిష్టి అక్కరలేదు మోక్షం కావలెనని కైలాసమందు పోయి పరమేశ్వరుణ్ణి అడిగెను

End

గురుక్కులవల్ల స్థలపురాణం పుస్తకం పది అధ్యాయాలున్ను ఈ క్షేత్రమున్ను తెలిసి వ్రాసినది ఈ స్థలానకు ఉత్తరం కావేరిగట్టున తృణజ్యోతీశ్వరుల కొండ ఈ స్థలానకు ఆ కొండకు రెండు ఘడియల దూరం ఉండును ॥

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిది శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు తిరుచినాపల్లి జిల్లా, విట్టుకట్టి తాలూకా, కదంబరుగుడి గ్రామమందలి కదంబవనేశ్వరుల స్థలమాహాత్మ్యమును, ఆ దేవాలయాదాయవ్యయములను గూర్చిన క్షేత్రియ తము గలవు

No 2596 కన్ననూరు రాజుల వృత్తాంతము

KANNANŪRU RĀJULAVṚTTĀNTAMU

Substance, paper Size, 12¼ × 7⅜ inches Pages, 15 Lines, 18 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 183 *b* of the manuscript described under No 1737
Complete

A historical prose work translated from persian by Nittala Nāyana, clerk of Col Mackenzie, gives particulars of the circumstances under which Cannanore became a Mahammaden State Cannanore is also known as Bubi Samastānam

Beginning

కయిఫీయతు బూబీ సంస్థానం కన్ననూరు మెస్తరు థాంస్ హ్వారి బేఒరు సాహేబు అసిస్టేంటు కలెక్టరువారు యిప్పించిన ఫార్సి లిపి అసలుకు నిట్టలనాయన గుమాస్తా తర్జుమాచేయించి వ్రాసిన నకలు

పూర్వం తురకల అవతారపురుషుడైన మహమ్మదుపైకంబరు దినాల జనులు తుఫాను అయిపోయిన తరువాత సం॥ ౩౮౯౧ లు, నె ౫ లు, ది ౧౦ ల యందు మీదటను కీడవరాజు అనే అయనకు పట్టం యేర్పరచి ౬౩ సం॥ మలయాళం సీమ దొరతనం చేసెను కీడవరాజు పట్టం కట్టుకునేటప్పుడు యిరువై సంవత్సరములు

End

పైన వ్రాసిన కుంబీ అబుషీ అలీ రాజు శకం నిలిచిన తరువాతను అతనికి భార్య అయిన బూబీ ప్రవర్తిస్తూ కన్ననూరు బూబీ అనే పేరు ప్రఖ్యాతిగా వాడ వర్తకములు చేసుకుంటూ ఉండెను శాలివాహనశకం ౧౭౩౦ కి విభవ సం॥ పర్యంతానికి మలయాళ శకమైన కొల్లం సం॥ ౯౮౪, తులా మాసం ౫ వ తేది వ్రాసినది యింగిరీజు ౧౮౦౮ సం॥ అక్టోబరు నెల ౧౯ వ తేది

(వి-వి)—

సమగ్రము. వ్రాంత మేలైనదే నిర్దుష్టము కాదు శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు కన్ననూరు సంస్థానము తురుష్క సంస్థానమైన విధము వ్రాయబడినది. కన్ననూరు సంస్థానమునకే బూబీ సంస్థానమని మారు పేరు వాడబడినది

No 2597 కరణికోద్భవ మంజరి.

KARANIKŌDBHAVAMAÑJARI

Substance, paper Size, 13 × 8¼ inches Pages, 23 Lines, 36 on a page Character, Telugu Condition, injured Appearance old Mode of writing, good and free from mistakes

Complete

This is a poetical work of merit relating to the origin of Karanams Gōparāju Rāmapradhāni got the karanikam rights which were formerly

enjoyed by Viswakarmas (Goldsmith caste), granted to Niyōgi Brahmins in the time of Ganapati, who belonged to the Gazapati family, the then ruler of the country

Beginning

క శ్రీరాజ మహారాజ
శ్రీరాజత కందనూల్పురీవర భాండా
గార ప్రభుత్వపస సం
చారా కృష్ణమ్మశెట్టి జననాథమణీ॥

గీ చిత్తగింపుము భవదాజ్ఞ శిరమునందు
దాల్చి కరణీకములు విప్రతతికినిచ్చి
నట్టి వృత్తాంతమంతయు ననువు పఱుతు
మృదుమధుర శబ్దగుంభన లాదవుచుండ

ఉ శ్రీ రమణీయమై పుడమి చేడియకో జెమిటారి చన్నపక్
బేరు వహించు ముత్తియపుఁ బేరువలెన్గనుపట్టుచుండు కా
సారవనీ తటాక దివిషద్గిరి పట్టణ వైభవాప్తిఁ బెం
పారు కళింగదేశము సమంచితభాగ్య రమానివేశమై

గీ సకల సంపత్సమృద్ధిఁ బ్రశస్తమగుచు
మించిన కళింగభూమిఁ బాలించువారు
వన్నెకెక్కిరి గజపతి వారలంగఁ
బెక్కు గజయూథములనేలు బిరుదువలన

End

జిలుగు కెంపుల రవల్ చెక్కిన కోటలో
మిసిమి బంగరురంగు మేడలోన
డాలు మించెడు పగడాల కంబములతో
నొంటినొప్పెడు సభా మంటపమున
రే రాజురాల సరిగదీర్చిన విత
ర్దికమీద బరచిన పృథుల రత్న
కంబళాంతరమునఁ గడునొప్పు రతనంపు
తక్తుపై వైభవాసక్తుడగుచు
కొలువు గూర్చుండి కవి బుధగురు సుహృత్పు
రోహితామాత్య బంధు వర్యులుపసింప
చామర గ్రాహిణీ శయాబ్జాత కనక
కటక కంకణ ఝణఝణత్కార మొప్ప

వ. అవ్విప్రపుంగవు లందఱు రావించి గజసింహాసన సమీపోపవిష్టుఁడగు రామయామాత్యుం డందఱియయ్యవారువేరుగాఁ గర్పూరతాంబూల సమేతంబుగా దానపత్రంబు లొసంగి మీరలు మీమీ నిర్ణయ గ్రామంబులకుం జని స్వామికార్యనిర్వహణ ప్రవీణులై గ్రామకరణిత్వాధికార ధర్మంబు లాచరింపుచుం దత్ప్రతిరాజదత్తంబగు వృత్తిస్వాస్థ్యప్రముఖ నిరుపణ ద్రవ్యంబు లనుభవింపుచు సుఖంబున నుండుండని యానతిచ్చిన వారును తర్వాత తమతమ గ్రామంబులకుం జని

క. మునుపయ్యధికారభరం
బున గర్వితులై మెలంగు మూర్ఖులఁ బంచా
ననకులజులఁ దొలగించిరి
యనితర రాజాజ్ఞ కెందు నడ్డము గలదే॥

ఉ. ధీనిధి గోపరాజు కులదీపకుఁడై తగు రామమంత్రి పాం
చాననులందు నిశ్చలలనానిన యీ కరణీకధర్మముల్
పూనికఁజేసి తీసి ద్విజపుంగవులం బిలిపించి యిచ్చె నా
నోనని సంతసించిరి నిరంతర సౌఖ్యము నొందిరందఱున్॥

క. నరహరికుల జలధి సుధా
కరుడగు కృష్ణమ్మ సెట్టిగారి యనుజ్ఞన్
విరచించితి నూరెకులా
భరణంబున దగిన వీరభద్రాహ్వయుడన్.

* * * *

గ్రంథాంతమున నిట్లు గలదు—

"కరిణీకోద్భవమంజరి సమాప్తం—శుభకృతు
నామ సం॥ చైత్ర బ ౮ బుధవారం"

గీ. వ్రాఁత తప్పువలన వాచకు లలుగక
తప్పుగలిగెనేని తగినయెడల
వలయునక్షరముల వర్ణించి వేయుడీ
సుకవుల నవారు సురుచిరముగ॥

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిది తప్పులు లేవు శైథిల్యము గలదు గ్రంథపాతములు లేవు

గజపతివంశ్యుఁడగు గణపతి భూపాలునివలన, గోపరాజు రామప్రధానుఁడు, విశ్వబ్రాహ్మణుల వశమునున్న కరణికములను నియోగి బ్రాహ్మణుల కిప్పించిన కధ పద్యకావ్యముగా రచింపఁబడినది రచయిత ఊరె వీరభద్ర కవి

No 2598 కర్ణాటకమేలినవారి కైఫియతు

KARNĀTAKAMĒLINAVĀRI KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅜ inches Pages, 3 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing fair, but not free from mistakes

Begins on fol 100 *b* of the manuscript described under D No 1737 Complete

An inscription containing 20 slōkās in Sanskrit relating to a grant made by Krsnadēva- rāya to an ascetic Copied by Nittala Nayana

Beginning

కర్ణాటకం యేలినవారి వంశ పూర్వోత్ర శ్లోకాలు—

శ్లో॥ ఆకర్ణన్యస్త జటాస్తద్వయశిత సరోజాది మార్గేణవాయుం
కృత్వోదంచత్ప్రచారం దళయుగవిలసత్పద్మమధ్యైకదృష్టిం।
తన్వన్నక్షత్రికవాసం శరమపదశివధ్యాన కృత్యోమహాత్మా
శ్రీకంఠరా కాశవాసీస జయతి నితరాం యోగినా మగ్రగణ్యాం॥

End

విద్యయా గురుణా తుల్యో దానే కల్పద్రుమాసమ।
మహాదేవో మహాయజ్వా రాజతే దేవరాజవత్॥

ఈ శ్లోకాలు జంబుకేశ్వరంలో కాపురస్థులైన కర్ణాటకం యేలినవారి గురువు అయ్యగళయ్య వారివద్దనుండి వ్రాసినది

—గుమాస్తా నిట్టలనాయన

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిది తప్పులు లేవు శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇది ౨౦ సంస్కృత శ్లోకములుగల శాసనము శ్రీకంఠాకాశవాసియగు నొక యోగికి విజయనగర కృష్ణరాయలు పాండ్యరాజ్యము నిచ్చుట మొదలగు విషయమిందు గలదు

No 2599 కలియుగ రాజుల చరిత్ర

KA YUGARĀJULACARITRA.

Substance, palm leaf Size, 15⅞ × 1¼ inches Pages, 18 Lines, 6 on a page. Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, fair, but not free from mistakes.

Incomplete.

A brief account of the princes who ruled over India from the beginning of Kaliyuga up to Saka 1720 is herein dealt with The name of the author is not known

Beginning

కలియుగ ప్రవేశం ప్రమాది సం॥ చైత్ర శు ౧ శుక్రవారం తదారభ్యం రుధిరోద్గారినామ సం॥ చైత్ర శు ౧ సోమవారం పర్యంతం యుధిష్ఠిర శకం ౮౮ గనుక ఈ శకంలో యేలిన రాజులు ప్రమాది సంవత్సరం ఆదిగాను ప్రమాదివర్కు పరీక్షిన్మహారాజు కలిపురుషుణ్ణి కారాగృహ ప్రవేశమందున ఉంచి మహాపురుషులయొక్క దర్శన సంభాషణ సద్గోష్ఠి జరుపుకుంచున్ను బ్రాహ్మణులకు సకల ధర్మాలున్ను నడిపించి తమ పెద్దలు ధర్మరాజాదులు నడిపించినట్టుగానే సకల వర్ణాల ప్రజలకున్ను ఋషులకున్ను ఎవరెవరి మర్యాదల ప్రకారంగా రాజ్యపాలన కృతయుగధర్మాలుగా అఱువై సంవత్సరములు ఏలి ఋషి శాపం వలన తక్షకదష్టుచేతను దేహం వదలి పురందర సన్నిధిని పూర్వరాజులతో కూడా ఉండెను

End

లక్కన్న మాదన్నగార్లు ౧౮ సంవత్సరాలు రాజ్యం చేసిరి గనుక శకం గతం ౧౬౦౮ తదుపరి క్ష య ఆదిగాను సర్వజిత్ వఱకు ఢిల్లీపాచ్ఛా అనే అశ్వపతి అయిన అవరంగశా పాదుషా గోలకుండలో ఉన్న తానీషాను హతపఱచి రక్తకోటి చేసి సకల రాజ్యాలున్ను ఇరవైయొక్క సంవత్సరములు యేలెను శకం గతం ౧౬౨౯ తదుపరి సర్వజిత్ ఆదిగను ఖర వరకు శహాల్లం ౮ సంవత్సరములు రాజ్యం యేలెను ౧౬౩౩ ఖర ఆదిగా వికారి వఱకు అతని కుమారుడు ఫరకశా ౮ సంవత్సరములు రాజ్యం యేలెను శకం గతం ౧౬౮౧ తదుపరి వికారి ఆదిగా ప్రమోదూతవఱకు అతని కొడుకు ఆహమ్మదుషా ౩౧ సంవత్సరములు రాజ్యం యేలెను ౧౬౭౨ తదుపరి ప్రమోద ఆదిగా కాళయుక్తివఱకు తక్తున పాచ్ఛా లేక పడలేదు శకం గతం ౧౭౨౦

(వి-వి)—

అసమగ్రము వ్రాత మంచిదిగాను తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు గలవు

కలియుగప్రవేశమునాటనుండి శాలివాహన శకము 1720 దాక హిందూదేశమును ఏలిన రాజుల విషయమందు వ్రాయఁబడినది. దీనిని సమకూర్చిన వారెవరో యెఱుఁగరాదు

No 2600 కళ్లజాతి చరిత్రము

KAḶLAJĀTICARITRAMU.

Substance, palm leaf Size, 11 × 1¼ inches Pages, 24 Lines, 6 on a page Character, Telugu Condition, injured. Appearance, old Mode of writing not good, but almost free from mistakes.

Complete

An account of " Kallajātivāru " the robber caste of Tamilnad is found herein Author is not known

Beginning

మధురతో చేరిన నాడు మధురకు పడమర పెరుమాళె నాడు అందులో గ్రామానికి ఒకరిద్దరు అంబలగాండ్లని వుందురు వాడి అంకలో ఆ గ్రామం కళ్లవాళ్లంతా విని నడుచుకొనేది సరకారు బలంగా వుంటే పగుదియిచ్చేది సుంత అవాంత రవ్యాళిల్లో నగరికి పగుదిన్ని యియ్యక నిరాకరించి వేశి నగరి సీమలోను గొళ్లపెట్టు కొని పసులున్నా తోలుకవచ్చేది ఎవరైనా ఎదిరిస్తే చొచ్చిపొడిచి చంపివచ్చేది కళ్ల వాళ్లలో ఒకడైదు చచ్చినాగాని గాయాలైనాగాని అందుకు " పళి " అని పేరు బదులు ఆ గ్రామంవాళ్లను రాత్రిపగలు కంకణం కట్టి పొంచి యెందరు కళ్లవాళ్లు చచ్చిరో అందరు ఆ గ్రామం కాపుల్ను పొడిచి చంపివచ్చేది

End

రాజు భేటీ చేసుకొని వారిచ్చే బహుమానం తీసుకుని వారి ఉత్తరవు మీద తమ తమ పాళ్యాలకు పోతురు తక్కినప్పుడంతా వారి వకీళ్ళు తంజావూరిలోను పట్టు కోట అరంతాంగి సుబేదారి కచ్చేరిలోనున్న కాచివుందురు ఇదే కళ్లజాతి చరిత్రం చిత్తగించేది

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిదిగాదు తప్పులంతగా లేవు శైథిల్యగ్రంథపాత ములు గలవు

అరవదేశమున ' కళ్లజాతివారు ' అనఁబడు దొంగతనపు జాతివారి యాచార వ్యవహారము లిందు వివరింపఁబడినవి.

No 2601 కాశీయాత్రా చరిత్ర

KAŚĪYĀTRĀCARITRA

Substance, paper Size, 12½ × 7¾ inches Pages, 82 Lines, 21 on a page Character, Telugu Condition, slightly injured Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Incomplete

Same work as that described under D No 1407

(వి-వి)—

అసమగ్రము ఆద్యంతములు లేవు. నడుమను గొంతిపోయి నది వ్రాంత మంచిగ. తప్పులు లేవు శైథిల్యము లేదు గ్రంథపాతములు గలవు

ఇది డి నెం 1407 రు నవన్గితము.

No 2602 కృష్ణరాయవిజయము

KRSNARĀYAVIJAYAMU

Substance, paper Size, 12 × 8 inches Pages, 120 Lines, 18 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 85 *a* of the manuscript described under D No 351 Complete

Same work as that described under R No 7

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు కలవు ఇది ఆర్ నెం 7 దు నవర్ణితమయినది ఇంకని గ్రంథాంతరములను డి నెం 351 దు న జూచునది

No 2603 కృష్ణరాయవిజయము

KRSNARĀYAVIJAYAMU

Substance, palm leaf Size, 14⅜ × 1⅜ inches Pages, 98 Lines, 6 to 9 on a page Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing, not good and not free from mistakes

Comple'e

Same work as the above

గ్రంథాంతమున నిట్లున్నది—

"తలకట్టుగుణనుకొమ్ముగా
అలవడి యొత్వంబు నోత్వదీర్ఘత్వమున్నన్
నెలకులు తప్పినచోటను
సలలితముగ దిద్దరయ్య సజ్జనులారా"

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిదిగాదు తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు చాలఁ గలవు

పూర్వము కోట.

No 2604 కేరళప్రభుత్వము కైఫియతు.

KĒRAḶAPRABHUTVAMU KAIFIYATU.

Substance, paper Size, 12¼ × 7¾ inches Pages, 9. Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing fair, but not free from mistakes.

Begins on fol 190 *b* of the manuscript described under D No 1737 Complete

The work describes the political condition of Kērala when the Bbrahmins belonging to 64 villages set up a king from Pandya country and dethroned him when he proved wicked and set up another

Beginning

పయిరుమలతా॥లో వుండే అజ్ఞాడు నాయరు నాడు వాళి వంశావళి మొదలయిన కైఫీయతు॥ పూర్వం పాండ్యరాజ్యములోగల వెళ్లాళ జాతిలో రామవర్మ అనే పేరు గలిగి ప్రసిద్ధపురుషుడుగా నున్న దినములలో

End ·

పూర్వం వీరరాయ మహీపతియొక్క దినములలో మాడంబిశిలో జేరిన కురుంబిళి యాదరిరాజు అందులో మలికమైనని పోశనాటి పొరశాదరి రాజు ఈ ప్రకారం నడిచి వచ్చిన క్రమం అమునాగ్నాట్టునాయరుదస్కతు

(వి-వి)—

వ్రాంత మంచిదే భాష నిర్దుష్టము కాదు శైథిల్యగ్రంథపాతములు లేవు

ఇందు కేరళ దేశమందలి ౬౪ గ్రామముల బ్రాహ్మణులును తమ రక్షణకొఱకై ముందు పాండ్యదేశమునుండి యొక రాజును గొనిపోయి వానికిఁ బ్రభుత్వమీయగా నాతడు దుర్మార్గుడగుటచే మరొక రాజును నిర్మించుకొనుట మొదలుగా నా రాజుల సంతతియు దేశస్థితిగతులును జెప్పఁబడినవి

No. 2605. కేరళ రాజుల కైఫీయతు

KĒRALARĀJULA KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 13 Lines, 19 on a page. Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 222 *b* of the manuscript described under D No 1737 Complete

This is an historical account of Chēramān Perumāl of Kērala Author is not known

Beginning ·

౧౮౦౮ సం॥ అక్టోబరు నెల ౨౧ తేది మొదలు ౧౮౦౯ సంవత్సరం ఫిబ్రవరి నెల ౧౦ తేదివరకు వడక్కు తుక్కుడి రాజ్యములో తిరిగడములో శాసనములవల్లను లిఖితమువల్లను వాగ్వచనమువల్లను దర్యాప్తిచేసి తెల్సిన భాష ప్రకారం తర్జుమా చేసి వ్రాసిన కేరళ రాజ్యంలో కొరప్పుళకు ఉత్తరంగల రాజులు మొదలయినవారి వంశావళి

End

కేరళ రాజ్యములో గల రాజులు కర్తలు యొక్క ప్రభువులు కాడువానులు మొదలైన వారి వంశావళి మొదలైన కైఫీయతు తపశీలువాండగా ఈ కిందను వ్రాసివస్తున్నది (వి-వి)—

వ్రాంత తిన్నసిదే కాని భాష బాగుగా తెలియరాకున్నది శైథిల్య గ్రంథ పాతములు లేవు

ఇందు కేరళ రాజ్యమును పరిపాలించుచుండిన చేరమాంబెరుమాళ్లు అను రాజు చర్యలు మున్నగు విషయములు వర్ణితములు

No. 2606. కేరళాచారాదులను గూర్చిన కైఫియతు

KĒRALĀCĀRĀDULANUGŪRCINA—KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅝ inches Pages, 45 Lines, 18 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing fair, but not free from mistakes

Begins on fol 200 *a* of the manuscript described under D No 1737

Complete

The work is based on Kēralōtpatti and the information gathered from local evidence It deals completely with the customs of Malabar, the Paraśurāma tradition and the life of Śankarācārya The Geographical division, the flora and fauna are also given

Beginning

౧౮౦౮ వ సం॥ అక్టోబరు నెల మొదలు ౧౮౦౯ వ సం॥ ఫిబ్రవరి నెల ౧౦ వ తేది వరకు కళిక్కోడం ఒకపాయయి తాలూకా మొదలు కుంభబనాటి హద్దు కోదులవల్లను కేరళోత్పత్తి గ్రంథమువల్లను వాక్కు వచనమువల్లను తెలిసి వ్రాసిన కేరళాఖ్యం కైఫీయతు

పూర్వ కృత త్రేత ద్వాపర కలి యిట్లుగల యుగాలలో అనేకం అనేకం రాజులుగా భూమి సంరక్షకులుగా ఉండిన గదసంవత్సరం దుష్టులను హతంచేసే కై శ్రీ పరశు రాముడు అవతరించి ఇరవైయొక్క మండి క్షత్రియులను హతంచేసెను

End

సర్వత సాధారణముగా సకలమైన జనులున్ను నానాటికి గణించి తిథివార నక్షత్రములు చూచుకొనే కొఱకై పంచాంగం గణితం చేసే క్రమం అభ్యాసం చేసి ఉండేది

“౧౮౦౯ వ సం॥ ఫిబ్రవరి నెల ౧౫ వ తేది గుమాస్తాకు॥ నాయన వ్రాసిన కైఫీయతు యథా పూర్వకగా”

(వి-వి) —

సమగ్రము వ్రాంత మంచిదే నిర్దుష్టముకాదు శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు పరశురాముడు కేరళదేశము కల్పించి బ్రాహ్మణులకు దానము సేయుట, ఆ దేశమున జన్మించిన శ్రీ శంకరాచార్యుల చరిత్రము, అచటి బ్రాహ్మణాది వర్ణముల యొక్కయు, వానియవాంతర భేదములయొక్కయు విభాగమును వాని పేళ్లను ఆ దేశమందలి యవాంతర రాజ్యముల విభాగమును వాని పేళ్లును, స్థితిగతులును, ఇంక నా దేశమందలి లిపులును, కొంత దేశభాగమందలి గ్రామముల పేళ్లను పుణ్యక్షేత్రముల వివరణమును, అక్కడ పంటు పంటలును దేశస్వరూప స్వభావములును, కుల మర్యాదలును మొదలగు పెక్కు విషయములు విరివిగా వర్ణింపబడినవి.

No. 2607. కోటికంవారి కైఫియతు

KŌTIKAMVĀRI KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 6 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 97 *b* of the manuscript described under D No 1737 Complete

A kaifiat relating to Garikipāti Viswanāthanāyaka of Balijakula who was given Pandya kingdom by Atchutadēvarāya

Beginning :

కయిఫీతు కర్నాటకం కోటకం వారి మధుర తిరుచ్చినాపల్లి వగైరా సంస్థానంవారి వంశావళి పూర్వోత్రము

శ్రీమన్మహా మండలేశ్వరులైన రాజాధిరాజ రాజపరమేశ్వరులైన శ్రీ మహారాజ రాజశ్రీ ఘనవనగర విద్యాకర (నగర ?) పట్నం సంస్థాన కర్తలయిన రాజమహారాజ శ్రీ అచ్యుతదేవమహా రాయలయ్యవారు పృథివీ సామ్రాజ్యం చేయుచుండు వేళ—

End .

శ్రీ విశ్వనాథ బంగారు తిరుమలరాజులయ్యగారుతె రామనాథపురం శివగంగలో చేరిన కుర్చిలో ౧౦,౦౦౦ మాళ్లసీమను అనుభవిస్తూ అక్కడవాసంగా ఉన్నారు.

(వి-వి)—

సమగ్రము వ్రాంత బాగుగానున్నది. తప్పు లున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు విజయనగర ప్రభువైన యచ్యుత దేవరాయలు బలిజెకులను వాడయున గరిక పాటి విశ్వనాథనాయనివారిని పాండ్యదేశమునకు పట్టముకట్టుట మొదలుగా పాండ్య

రాజ్యమేలిన యీ వంశపువారయిన నాయకరాజుల పరంపర కాలపరిమాణముతో, ఆదాయముతో తెలుపబడినది

No. 2608. చిదంబరము కైఫియతు

CIDAMBARAMU KAIFIYATU

Substance, paper Size, $12\frac{1}{4} \times 7\frac{7}{8}$ inches Pages, 32 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 121 *b* of the manuscript described under D No 1737 Complete

An account of Cidambarakṣētra in prose is given in this manuscript The names of the persons who made repairs to the temples are also given

Beginning :

కయిఫీతు చిదంబరం దేవస్థానం పూర్వోత్తరము

సంస్కృతం చిత్సభ అరవం చిత్తంబలం అనగా అర్థం జ్ఞానరూపంగా ఉండవలసినటువంటి వారికి సభానాథులు ప్రత్యక్షంగా కనుపడేది సంస్కృతం కనకసభ అరవం పొన్నంబలం. అనగా స్వర్ణరేఖలు పూర్ణంగా ఉండెను గనుక.

End .

రాజసభ అయిన వేయికాళ్లమంటపంలో కొంత శిథిలంగానున్న వర్షానకు ఉరుస్తూ ఉండెను ఆ వేయికాళ్లమంటపం మరామత్తు చేయించెను అతని పేరు ప్రసిద్ధిగాదు

(వి-వి.)—

సమగ్రము వ్రాంత బాగుగానున్నది నిర్దుష్టముగాదు శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు చిదంబరక్షేత్ర మహాత్మ్యము వచనముగ గలదు అక్కడి దేవాలయముల బాగుచేయించినవారి పేరు నిందుగలదు

No. 2609. చెంజిసంస్థానము కైఫియతు

CENJI SAMSTHĀNAMU KAIFIYATU

Substance, paper Size, $12\frac{1}{4} \times 7\frac{7}{8}$ inches Pages, 8 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 137B of the manuscript described under D No 1737 Complete

An account of the ruling princes of Cenji written in prose.

Beginning :

కయిఫియతు చెంజిసంస్థానంయొక్క పాళెగరు కర్ణాటకం వగైరా వన్నియకులం వారియొక్క పల్లెవారు ఒడయారుపాళెం శాలివాహనశకం ఆనందనామ సంవత్సరం యువరంగక్కాశాక్కతొళ్ వొడయారు ఆనే ఆయనకు

End

యువరంగక్కాశాక్కతొళ్ వొడయారు పాళెగరు వక్కీలు మన్నారుగుడి తాలూకా వక్కీలు ఓబళయ వ్రాయించిన ప్రకారం వ్రాసినది

గుమాస్తా —నిట్టలనాయన.

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిది శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు శెంజి సంస్థానాధిపతుల వృత్తాంతము వ్రాయఁబడినది.

No. 2610. చెన్నమల దేవస్థానము కైఫియతు.

CENNAMALADĒVASTHĀNAMU KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅝ inches Pages, 8 Lines, 18 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 180 *a* of the manuscript described under D No 1737 Complete

Chennamala Kaifiyat Account of Chennamala Dēvasthānam written at the instance of a Local person Subrahmanya Swami according to Chennamala Sthalapurāna In the end it contains four signatures in Tamil

Beginning :

కైఫియతు చెన్నమల దేవస్థానం సుబ్రహ్మణ్యస్వామి స్థానికులు వ్రాయించినది. పూర్వం నారదులవల్లను, వాయుభగవాన్లకును ఆదిశేషునకున్ను సంవాదం తగిలి మహామేరు శిఖరములోను వుత్తరభాగమందు వుండిపడ్డ

End :

ఈ స్థలం పూజచేసేవాండ్లు చెన్నగిరి పండితులు మొదలయిన జనం ౧౧. పాళ్లు ౪

குருககள செனகிரி பணடிதன ஒபபிதம.

౧. மொதாபஙகு ஸதானீக நாகயயன ஒபபிதம
౨. ரெணடாம பஙகு வளளி அயயன ஒபபிதம
3. மூனறும பஙகு முததுசாமி அயயன ஒபபிதம
౪. நாலாம பஙகு மாமயயன ஒபபிதம,

(వి-వి)—

సమగ్రము. వ్రాంత మంచిది తప్పులున్నవి శైథిల్యము లేదు గ్రంథపాతములు లేవు

ఇందు చెన్నమల స్థలపు రాణకు ననుసరించి వ్రాయఁబడిన తెలుఁగువచనము గలదు అచ్చటి దేవాలయాదుల విశేషములు వ్రాయఁబడినవి మఱియు నీ కైఫీతు చివర అరవభాషలో నలువురి సంతకములున్నవి

No. 2611. జంబుకేశ్వర దేవస్థానము కైఫియతు.

JAMBUKĒŚWARADĒVASTHĀNAMU KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 19 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 79 *a* of the manuscript described under D No 1737 Complete

This contains 24 chapters from 131 to 155 of the Kṣhētra Khanda of Padmapurāna giving an account of Jambukēswara Sthala mahatmya in prose

Beginning ·

కైఫియతు దేవస్థానం జంబుకేశ్వరం వగైరా పూర్వమందు జంబు వనంగా నున్న యెడల బ్రహ్మాది మొదలయిన దేవతలు తమతమ అభీష్టములు సిద్ధించేకొఱకు తపసు చేసిరి పరమేశ్వర ప్రసాదంకొఱకు తపసుచేసి యెడల పరమేశ్వరులు ప్రత్యక్షమై బ్రహ్మ, యింద్రులు, జంబుఋషి, శ్రీరాములు, పార్వతి, అగ్ని, అగస్త్యులు, సూర్యుడు, చంద్రుడు ఈ తొమ్మిదిమందికిన్ని వారివారి అభీష్టాలు యిచ్చి పరస్పరముగా జ్ఞానోపదేశం చేసినందున యీ క్షేత్రానకు జ్ఞానక్షేత్రమని పేరు కల్గినది

End ·

ఆ దినాల మొదట సాధారణంగా స్వామిదర్శనం అమ్మవారి దర్శనం ప్రసన్నం కావడం, ఈ ప్రకారంగా ఉండిస్థళం ఉచ్ఛ్రియం ఆయెను ఇట్లా ఉండడంలో స్థళాన్కి మొదలయినందుల్కున్న స్థళం వాండ్లుగా వున్నారో వాండ్లు ఇది అంతా వ్రాయించినారు

(వి-వి)—

సమగ్రము వ్రాంత బాగునున్నది కాని నిర్దుష్టముకాదు శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు ముందు పద్మపురాణములో క్షేత్రఖండమునందలి ౧౩౧ అధ్యాయము మొదలు ౧౫౫ అధ్యాయమువరకుగల ౨౪ అధ్యాయములలోని జంబుకేశ్వర స్థల మాహాత్మ్యము తెలుఁగువచనరూపముగానున్నది అవల నిచుక యచ్చటి యర్చకులను

గూర్చియు వ్రాయఁబడియున్నది మఱియు నీ పురాణము సాంబశాస్త్రి, బాంధినాథ దీక్షితులు అనువారలచేఁ జెప్పఁబడినట్లు వ్రాయఁబడియున్నది

No. 2612. జగన్నాథ స్థలవృత్తాంతము

JAGANNĀTHASTHALAVṚTTĀNTAMU

Substance, paper Size, 12 × 8½ inches Pages, 181 Lines, 28 to 34 on a page. Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing, bad and not free from mistakes

Complete

This is a Telugu rendering of the Oriya "Mādhalāpanji" It mainly describes the functions and the festivals relating Jagannādhaswāmi of Pūri Jagannādh including Jagannādha Mahatmya

Beginning

మాధళాపంజీ వోఢ్ర ప్రాకృతంగా వున్నందున తెలిగించినది

శ్రీ పురుషోత్తమ శ్రీ జగన్నాథస్వామివారి యొక్క సేవకులకు నియమించిన ప్రయోజనకులు కుదుగ్గ స్తసేవా అనే ఉత్సవాలు 2కి అగ్నిశర్మ ఒకడున్ను విష్ణుశర్మ ఒకడున్ను జనులు ఇద్దఱున్ను ఘం॰ రాజుగారు ఏదైనా నిమిత్తవశాత్తు హాజరులేని సమయమందు రాజుగారి ప్రత్యామ్నాయము దురస్తు సేవ చెయ్యగలవారు శ్రీ బల రాముస్వామికి అగ్నిశర్మ శ్రీ జగన్నాథస్వామి వారికి విష్ణుశర్మ ఈ ఇద్దఱున్ను ఉపనయనానంతరం పంద్రెండు సం॥ వృకులపర్యంతం బ్రహ్మచర్యాశ్రమములో సేవచేస్తూ ఉండవలసినది

End

జగన్నాథ మందిరములో ఉన్న విమలాదేవియొక్క శాలా పూజ చెయ్యడముకున్న శరత్కాలములోను——

నాల్గు గవ్వలకు వక గండా అటువంటి యిరువైగండాలకు వఖ పణి అటువంటి పదహారు పణి అయితేను వఖ కహాణా——

కహాణా ౧౪	నాల్గు మేకలు
,, ౧౬	నాల్గు మేకలు
,, ౧౮	నాల్గు మేకలు
౪౮ కహాణా	యివి—సదరవా గేణి

అష్టమి నవమి రోజున చెదించవలసినది

(వి-వి)——

సమగ్రము వ్రాఁత తిన్నని గాదు తప్పులంతగా లేవు శైథిల్య గ్రంథపాతములు చాలఁగలవు

ఓఢ్రభాషలో "మాధళాపంజీ" అను పేరం తాటియాకులలో గల గ్రంథము ననుసరించి తెలుగున వ్రాయబడిన గ్రంథమిది ఇందు శ్రీ జగన్నాథక్షేత్రమున వెలసిన జగన్నాథస్వామివారి యుత్సవ విశేషములు, పరిజనవర్గచరిత్రము, వారి కృత్యములు, అక్కడికివచ్చిన గొప్పవారి విషయములు, వారు చేయించిన యుత్సవములు, పడసిన సత్కారములు, బలరామ జగన్నాథస్వాములయు, దేవేరులయు స్వర్ణరత్నాభరణాదుల వివరణములు మొదలగు విశేషములెల్ల నిందు గలవు

No. 2613. తంజావూరి దొరల చరిత్ర.

TAÑJĀVŪRIDORALA CARITRA

Substance, palm leaf Size, 14 × 1½ inches Pages 81 Lines 5 on a page Character, Telugu Condition injured Appearance, old Mode of writing, fair almost free from mistakes

Complete

This is the history of the Kings of Tānjore in Colloquial Telugu Prose. Author is not known The work is printed

Beginning :

'తంజావూరి దొరల చరిత్ర'

ఆదిలో విజయనగరం పట్నంలో రాయల దేవునివారు రాజ్యపరిపాలనం వుండగా పాండవ దేశాధిపతి యయిన చంద్రశేఖర పాండ్యరాజు మధురలోనుండి రాజ్యమేలుతూనుండగా చోళదేశాధిపతియైన వీరశేఖర చోళరాజు తంజనగరమందు వుండి మధురాపురిలోనున్న చంద్రశేఖర పాండ్యడిమీద యుద్ధానికపోయి పాండ్యరాజును జయించి ఆ రాజ్యం తానపహరించుకొన్నందువల్ల చంద్రశేఖరపాండ్యడు యెత్తుపడి రాయసంస్థానమునకు వచ్చి రాయల సముఖాన వీరశేఖరచోడుడు తమ రాజ్యం బలాత్కారంగా అపహరించుకొన్నందువల్ల

End :

తర్వాత ఆ రాజున్ను దైవీకమై ఆ కన్యకలున్ను మృతిపొందిరి మఱికొన్ని దినాలకు ఆ ఖండిలోనే విజయరాఘవనాయనివారున్ను స్వర్గస్థులాయెను ఇప్పుడు విజయమన్నారప్ప నాయనివారి కొమారుడు బంగారుసామినాయనివారు జంబులింగేశ్వరం కొండయంపేటలో వున్నారు ఇది తంజావూరివారి చరిత్రం సంపూర్ణం—(వి-వి.)—

సమగ్రము వ్రాంత లిన్నది తప్పులంతగా లేవు శైథిల్యముగలదు గ్రంథపాతములు లేవు.

శ్రీ కృష్ణ దేవరాయలవారి కాలమున చోళ పాండ్య దేశముల తగవులు కోటకం నాగమనాయడు ద్రవిడదేశమును బడయుట, అచ్యుత దేవరాయలవారి కాలమున

చోళ (తంజావూరి) రాజ్యము చెవ్వప్పనాయనికియ్యబడుట, అచ్యుతప్పనాయక, రఘునాథనాయక, విజయరాఘవనాయకుల పరిపాలనము, విజయరాఘవ నాయకుని నాటి మధుర రాజులతో యుద్ధము, రాయసం వెంకన్న పన్నాగములు, మహారాష్ట్ర రాజు ఏకోజి తంజావూరు రాజ్యము కైవసము చేసికొనుట, మహారాష్ట్ర రాజుల పాలనము, అను ప్రధాన విషయములతో తంజావూరి రాజ్యచరిత్ర మిందు వాడుక తెల్గునఁ గలదు. రచయిత పేరెఱుఁగరాదు తిరుచనాపల్లి రాజుల పూర్వోత్తరము అని దీని ప్రాఁత పేరు కాని పుస్తకమున తంజావూరి దొరల చరిత్రమనియే కలదు

దీనిని శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిలుగారు సంస్కరించి విపులమగు పీఠికతో ముద్రించిరి

No. 2614. తలకంటీశ్వరి దేవాలయపు వృత్తాంతము

TALAKANTIŚVARIDĒVĀLAYAPUVṚTTĀNTAMU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 30 Lines, 17 on a page Character, Telugu Condition, fair Appearance old Mode of writing good but not free from mistakes

Begins on fol 240 of the manuscript described under D No 1737 Incomplete

This is a history of the temple of Talankanṭiśwari at Kurimāri (other-(Dānavulapādu or Jammalamadugu) on the banks of Pinākini Many inscriptions of Jains who con-structed the temple are found in this book,

The copies of the grants made by Kākatiya and Vidyānagara Kings are also found

Beginning

అభినవ జంబూద్వీపమందు దక్షిణవారాశి సామీప్యమందు మధ్యరాష్ట్రమున శేషాచలమునకు ప్రత్యభిదానం అయిన నల్లమల అనే పేరుగల్గిన పర్వతమున ఉన్నటువంటి శ్రీ అహోబల వీర నారసింహదేవుని మహాస్థలానకు దక్షిణభాగమున యోజనద్వయ పరిమిత స్థలమున ఎఱ్ఱమల అనే పేరుగల్గిన పర్వతానకు

End

అంతట అలంగిరి బాదుశాహావారి తట్టునుంచి మీరుజుమలా జుల్ఫికారఖా బహాదరు వారు ఫౌజుతోకూడా వచ్చి పెమ్మసానివారిని సాధించి ఖండికోట తీసుకున్న వెనుక దేశం మ్లేచ్ఛాక్రాంతం అయిన పిమ్మట చదిపిరాల లింగారెడ్డికి అమరం నడిచే దేవగుడి నుగుమంచిపల్లె గ్రామాలు రెండున్నూ జప్తిచేసుకుని,

(వి—వి)—

అసమగ్రము వ్రాఁత బాగుగానున్నది శైథిల్యగ్రంథపాతములు లేవు

ఎఱ్ఱమల ప్రాంతమున పినాకినీనది యొడ్డున పూర్వము జైనులు నిర్మించిన కురుమరి యను (దీనికే దానవులపాడు, జమ్మలమడుగు అనికూడ పేళ్లు) పట్టణమున వెలసిన తల

కంటేశ్వరి యను దేవికి జైనులయొక్కయుఁ, గాకతీయులయొక్కయు, విద్యానగర రాజులయొక్కయు, కాలములందు తదనంతరమున నడచినదవళ్లు తత్సంబంధమగు శాసనములు ఇందుగలవు

No 2615. తిక్కదండనాథ ప్రశంస

TIKKADANDANĀTHAPRAŚAMSA

Substance, paper Size, 13⅜ × 8 inches Pages, 2 Lines, 30 on a page Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing, fair but full of mistakes

Begins on fol 6 *a* of the manuscript described under D No 1032 Complete

The verses are in praise of Tikkanāmātya the commander of Manuma 'siddis forces He is popularly known as Rana Tikkana

Beginning

సీ వీరనినాదఁబు వేదనినాదంబు
    పాయక యేప్రొద్దు మ్రోయుచుండు
భూసురప్రకరంబు నేసలు చల్లిన
    ప్రాలకొండటి కుటుంబములు బ్రతుకు
బ్రాహ్మణావళికి ధారలుపోసినజలంబు
    సతతంబు మునిగిటఁజాలు వారు
రిపులుకొసగిన స్త్రీలయాకులు
    (రిపులకు నిడ్డక్షతికల పుత్రికరను)
    పాయక కరణంబు వ్రాయుచుండు
దానఘనుఁడైన తిక్కన మంత్రియింట
    మదనసముఁడైన తిక్కన మంత్రియింట
మహితయశుఁడైన తిక్కన మంత్రియింట
    మంత్రిమణియైన తిక్కన మంత్రియింట॥

* * * *

End

సీ నందిని బుత్తెంచె నిందుశేఖరుఁడు నీ (తెం)
    (డ) కన్నమనుతుని తారాద్రికనుచు ?
గరుడుని బుత్తెంచె నరహరిరావయ్య
    వడిసిద్ధ తిక్క కైవల్యమునకు
హంసను బుత్తెంచె నజుడు నీకడకును
    భయకులమిత్ర గా బ్రహ్మసభకు

నైరావతమునంపె నమరేంద్రుఁడిప్పుడు
దివమున కేతెమ్ము తిక్కయోధ
అనుచుఁ బేరుపేర నర్థితోఁబిలువంగ
వారువీరుఁగూడి వచ్చి వచ్చి
దివ్యయోగియైన తిక్కనామాత్యుండు
సూర్యమండలంబు జొచ్చిపోయె॥

(ˆ-వి.)—

సమగ్రము పది పద్యములున్నవి వ్రాఁతమంచిదిగాదు తప్పులమయము శైథిల్య గ్రంథపాతములు గలవు

ఈ పద్యములు నెల్లూరి ప్రభువగు మనుమసిద్ధి నృపాలుని రాష్ట్రమున దండనాథుడగు తిక్కనామాత్యునిమీఁద జెప్పఁబడినవి

ఈ తిక్కనకే రణతిక్కనయని పేరు

No. 2616. తిరుక్కళిక్కుండ్ర మహిమ

TIRUKKALIKKUNDRA MAHIMA

Substance, palm leaf Size, $14\frac{3}{4} \times \frac{7}{8}$ inches Pages, 10 Lines 4 on a page Character, Telugu Condition, very much injured Appearance old Mode of writing, bad

Incomplete

This is a mutilated manuscript It relates to Sivadharmapuri Kṣētra

(వి-వి)—

అనాద్యంతము అతి శిథిలము. వ్రాఁతమంచిదిగాదు ఆకులు తునియలయి పోయినందున నిందలి విషయమును గుర్తించ వీలులేకున్నది మిగిలియున్న గ్రంథ భాగమునుబట్టి శివధర్మపురియను పుణ్యక్షేత్ర మహిమాది వృత్తాంతమిందు గలదని తెలియుచున్నది. అతి శైథిల్యముచే నాద్యంతములు దాహరింపరావయ్యెను.

No. 2617. తిరుత్తణిక్షేత్ర మహిమ.

TIRUTTANIKSĒTRA MAHIMA

Substance, palm leaf Size $11\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches Pages 14 Lines, 5 on a page Character, Telugu Condition injured Appearaence, old Mode of writing not good and not free from mistakes

Complete

A prose work describing the greatness of the shrine at Tiruttani (Sri Kshanikācala) This is taken from Brahmāndapurānam

Beginning

బ్రహ్మ విష్ణువు ఇంద్రాది దేవతలందరున్ను వైశాఖ కాలమందు కైలాసానకు సేవార్థం పోతూవుండగా కైలాసపర్వతమందు మార్గమధ్యమందు విహరిస్తూ వుండే సుబ్రమణ్యస్వామినిచూచి విష్ణు మొదలైన దేవతలంతా నమస్కారం చేసినంతలో—

End

అక్కడ పైరుచూడవచ్చినంతలో ఆ పిల్లనుచూచి యెత్తుకొనిపోయి పెంచినంతలో వయోరూపంవచ్చిన కాలమందు నారదులుచూచి సుబ్రహ్మణ్యస్వామితో జెప్పగా ఆ సుబ్రహ్మణ్యస్వామి అక్కడికి వచ్చిచూచి మోహించి గాంధర్వ వివాహం చేసుకొని వచ్చెను ఆ చిన్నదానిపేరు ఎల్లి వల్లీ వివాహం చేసుకుని ఆ తణికాచలమందు వుండెను ఇది బ్రహ్మాండపురాణంలో వున్నది

(వి-వి)—

సమగ్రము వ్రాఁతమంచిదిగాదు తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు గలవు

తణికాచలమని పేరుగల తిరుత్తనిక్షేత్రపు మాహాత్మ్య మిందు వచనమునఁగలదు ఇది బ్రహ్మాండ పురాణములోనిది

No 2618. తిరువళ్లర కైఫియతు

TIRUVALLARA KAIFIYATU

Substance, paper Size 12¼ × 7⅞ inches Pages, 5 Lines 19 on a page Character Telugu Condition, fair Appearance old Mode of writing fair, but not free from mistakes

Begins on fol 119 *a* of the manuscript described under D No 1737 Complete

This work describes the greatness of Tiruvallara in prose

Beginning

కయిఫియతు దేవస్థానం తిరుపళ్లరతా॥ లాలుగుడి సుబాతిరుచ్చినాపల్లి వగైరా పూర్వోత్రము

పూర్వం దండకారణ్య వనంతో చేరిన నీలివనంగా ఉంటి ౨౮ చతుర్యుగాల క్రిందట ఈ వనంలో సకలమైన ఋషులు తపసుచేస్తూ ఉండిరి

End

౧౮ మెట్లు మీద ౨౮ మెట్లు ఆ కొండమీద స్వామి ఉండేది ఈ పూర్వోత్రం ఈ స్థలంవారైన పంకజవల్లి జియ్యరు అమ్మాళయ్యంగారు వ్రాయించినది.

(వి-వి)—

సమగ్రము వ్రాఁత బాగుగానున్నది శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు తిరువళ్లర అను గ్రామపు స్థలమాహాత్మ్యము వచనరూపముగా వ్రాయబడినది.

No. 2619. తిరువాడుదొర మఠము కైఫీతు

TIRUVĀDUDORA MATHAMU KAIFIYATU

Substance, paper Size, $12\frac{1}{4} \times 7\frac{7}{8}$ inches Page, 1 Lines, 11 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair, but not free from mistakes

Begins on fol 97 *a* of the manuscript described under D No 1737 Incomplete

An account of Tiruvādudoramatam is given in this

Beginning

కయిఫియతు పండారం తిరువాడుదొర మఠం తంజావూరు సుబా॥

పూర్వం కైలాసమందు ఈశ్వర సన్నిధానమందు నందికేశ్వరులు,

End

ఇటువంటి మహాస్థలంలో వాసంచేస్తూ ఉండెను

(వి-వి)—

అసమగ్రము వ్రాంత బాగున్నది తప్పులంతగాలేవు శైథిల్య గ్రంథపాతములు లేవు

తిరువాడు దొరమఠపు స్థలమహాత్మ్యము వచనముగా కొంత వ్రాయబడినది

No. 2620. తొండమాన్ పాళెగరు కైఫియతు

TONDAMĀNPALEGARU KAIFIYATU

Substance, paper Size, $12\frac{1}{4} \times 7\frac{7}{8}$ inches Pages, 12 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing fair but not free from mistakes

Begins on 73 *a* of the manuscript described under D No 1737 Incomplete.

The kaifiat relates to the history of Tondamān family of Pudukkōṭa

Beginning

కైఫియతు తొండమాన్ పాళెగరు సియ్యం సంస్థానం మధుర, తిరుచనాపల్లి, కర్ణాటకం వగైరా రాజ్యాలు, దుయ్యం సియ్యంగా ఉండే మళయాళం మొదలయిన 72 పాళెయపట్లలో చేరిన తొండమాన్ పాళెగరువారి వంశావళులు మొదలయిన పూర్వోత్తరము.

End

నాగలాపురం వాండ్లు మందు సిద్దెలు భూమి క్రింద పూడ్చిదశాన్ని మాడజేసి విరుగుడు చేసివేసిరి అంతట రంగ కృష్ణ ముద్దువీరప్ప నాయనివారి జనం కకావికలై పారిపోయిరి. శా॥ శకం॥ మతిన్ని కొన్ని దినములపిమ్మట—

ఇంటితోనె ముగియుచున్నది

(వి-వి)—

అసమగ్రము శ్రాంతభాగుగానున్నది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు

తొండమాన్ వంశ్యుల (పుదుకోట ప్రభువుల) రాజ్య ప్రాప్తి మొదలగు వృత్తాంత మిందుగలదు

ఇందలి గ్రంథాంతరములను డి సె 1737 రున జూచునది

No. 2621 తొండమాన్ పాళెగరు బిరుదావళి

TONDAMĀNPĀLĒGARUBIRADĀVULĪ

Substance paper Size, 12¼ × 7⅞, inches Pages 24 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance old Mode of writing, fair, but not free from mistakes

Complete

This is a poetical work in Śisa Metre describing the genealogy and achievements of Kōti Rāya Raghunātha Tondamān of Pudukkoṭa and his ancestors,

Beginning

"Genealogy of the Tondaman Poligar"

తొండమాన్ పాళెగరు వారి వంశావళి బిరుదులు నడతలు మొదలయినందులకు

పద్యాలు.

నిట్టలనాయన వ్రాశినది

సీ॥ శ్రీ జానకీ దరస్మితనిదానీకృత
 భావుకుండా శ్రితపోషకుండు
ప్రస్తరాయితమాని పంకజలోచనా
 జీవనుండా జన్మ పావనుండు
శర్వరీచర గర్వ నిర్వాపణోదగ్ర
 సాయకుండఖిలార్థదాయకుండు
వార్ధికాంభోధర వర్ణనిందక దివ్య
 విగ్రహుండతులితానుగ్రహుండు

* * * *

నిచ్చలుదయ సేయ హెచ్చుచునానాటి
 విదియచందురు రీతి వెలసెతొర
కాంచనాచలధీర కవిజనమందార
 దాన రాధేయ విద్వద్విధేయ

కోటకులాంభోధికువలయినీ జార
రణరంగ ధీర వీరాధివీర
రఘునాథ భూపాల రమణీయ గుణజాల
భవదన్వయంబును బ్రస్తుతింప
నాహ్లాదము జనించె నానతి వర్ణింతు
విరవాణీ జనమాన భేదకుష్య

End

విజయలక్ష్మి వరించి వేడుకలనుగాంచి
విదియచందురు రీతి వెలసితనుచు
వంశావళులొనర్చ భవదీయ సంతతి
యాచంద్ర మస్తార కాబ్జ మిత్ర
కులపర్వతంబుగా వెలయంగజేసితి
మత్కృతాశీర్వాద మహిమవలన
జలనిధి వలయిత సకలధరాతల
పరివృఢమకుటి ఘటిత

* * * *

అమితసచ్చర్య రాయపటాంకధుర్య
ఆర్యజనగేయ తొండమానాభిధేయ
రాయరఘునాథ నృపచంద్ర దరిణ మృగేంద్ర
ధరణివర్ధిల్లు మాచంద్ర తారకముగ॥

(వి-వి)—

సమగ్రము వ్రాఁతతిన్నది తప్పులున్నవి శైథిల్యగ్రంథపాతములు లేవు 'తొండమాన్ పాళెగారు' అనఁబడు పుదుకోట ప్రభువులగు కోటిరాయ రఘునాథ భూపాలునియు తత్పూర్వులయు యుద్ధవిజయాది ప్రశస్తి విషయములిందు వర్ణింపఁబడినవి ముద్రితము

ఇందలి గ్రంథాంతరములను డి నె 1737 లున జూచునది

No 2622 తొండమాన్ పాళెగరు బిరుదావళి

TONDAMĀNPĀLĒGARU BIRUDĀVALI

Substance, palm leaf Size 17½ × 1½ inches Pages 31 Lines, 6 on a page Character, Telugu Condition injured Appearance, old. Mode of writing not bad and almost free from mistakes

Same as that described under D No. 2621.

(వి-వి)—

సమగ్రము. వ్రాంతమంచిది తప్పులు లేవు శైథిల్యముకలదు గ్రంథపాతములు లేవు.

పూర్వ వర్ణితమునకిది మాతృక

No. 2623. తొరయూరు పాళెగరు కైఫియతు.

TORAYŪRUPĀLEGARU KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 9 Lines 19 on a page Character, Telugu Condition, fair Appearance old Mode of writing fair but not free from mistakes

Begins on fol 102 *a* of the manuscript described under D No 1737

Complete

A prose work giving an account of a Reddi family Gondi who migrated to Tiruchairappalli and became palegars of Torayuru

Beginning ,

కయిఫియతు పాళెగరు తొరయూరు పేట్టా సంస్థానం తిరుచ్చినాపల్లి, కర్నాటకం వగైరా అనవేమా రెడ్డి సంతతి—

ఆదిలో ఆ నైగొంది సీమ కాపుతనంగా వుండేవాండ్లు శకాబ్దం 1107 మీద ముమ్మడి రెడ్డి అయి కాపుతనంలో వంశ శ్రేయోవంతులు అయియుండిరి

End

ఈ తొరయూరు అధీనంలో అనేక గ్రంథములు నవాబు సాహెబులవారు కొళ్లపెట్టికొన్న పోవడములో తగిలినది ఈ కైఫియతు తొరయూరు విజయవెంకటాచల రెడ్డి స్థానాధిపతి నారాయణరాయడు వ్రాయించినది.

(వి-వి)—

సమగ్రము వ్రాంతమేలైనది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు, పూర్వము ఆనె గొంది సీమ కాపులయిన రెడ్లు తిరుచనాపల్లి ప్రాంతమునకుంజేరి రాజ్యము సంపాదించుట మొదలగు చరిత్రాంశములు వ్రాయబడియున్నవి

No. 2264 కొలత్తిరాజు వంశావళి

KŌLATTIRĀJUVAMŚĀVALI

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 8 Lines, 19 on a page Character, Telugu Condition fair Appearance old. Made of writing fair, but not free from mistakes

Begins on fol 229 a of the manuscript described under D No 1737

Complete.

Complete

Describes the deeds of Udayavarma, son of ChēramānPerumāl of Malayāla country (Malabar) Udayavarma is otherwise known as Kōlatti Vadakkan Perumāl

Beginning

కోలత్తి రాజు వంశావళి తర్జమా—

చెరక్కల్ రాజు యిలాఖా కృష్ణ కణక పిళ్ళ వ్రాయించిన మలయాళ లిపి నకలు

మలయాళమందు 17 పదిహేడు రాజులు పెరుమాళ్లు అనే నామధేయంగలవారుగా యేలుబడి చేస్తువచ్చిన తరువాత పద్దెనిమిదో రాజు అయిన చేరమాన్ పెరుమాళ్లు చేరమాన్ కోటలో ఉండి రాజ్యం చేస్తూవుండే కాలంలో

End

నాల్గోకూరు తంబురాన్ రాజుకరువళ్లూరు కోలకమందు ఉండవలెను ఈ ప్రకారం నడవవలెనని ఉత్తరవుచేసెను పైన వ్రాసిన నాల్గు కూరులుగా నడిచివచ్చిన దినాలల్లో ఈ వంశమందు జనులు వృద్ధి అయినందువల్లను మానుకోలగం—మాడనగళ్ళలో మూడు యిండ్లవారుగా వుండిరి

(వి–వి)—

సమగ్రము వ్రాంతతిన్నదిదే తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.

మలయాళదేశపు రాజయిన చేరమాన్ పెరుమాళ్ అనునతని కుమారుడగు ఉదయవర్మ రాజు వృత్తాంతమిందుగలదు ఇతనికే కోలత్తి వడక్కన్ పెరుమాళను పేరీ గ్రంథమునగాన వచ్చుచున్నది

No 2625 దశబంధపు పట్టా

DAŚABAÑDHAPUPATTA

Substance, palm leaf Size 9¾ × 1 inch Pages, 6 Lines, 5 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing fair but not free from mistakes

Complete

This is a pattā d ted ŚŚ 634 issued by Rājā Mahāsingh Killedar of Candragiri to the Reddis and to Karanam Pāpaiah of Krisna rāyapura Ag ahāra permitting them to repair the local tank

Beginning

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు 1634 అగు నేటి నందన నామ సంవత్సరం జ్యేష్ఠబహుళ 10 ఆదిమాసం 2 తేదలు సన 1122 ఫసలీ మహారాజరాజశ్రీ రాజా మహాసింగుజీ కిల్లేదారు చంద్రగిరిగారు కా॥ వకూకూరు వీరం

రెడ్డి, బారి రెడ్డి, పాకాల వెంకటు రెడ్డి, కరణం పాపయ సిద్ధయ మొదలయిన కాపు కరణాలకు వ్రాయించియిచ్చిన దశబందపు పట్టా క్రమ మెట్లన్నను

End :

కాబట్టి మీలో యెవరికైనా లో వాళపు పొల్లు కలుపుకుని విస్తారంగా ఫలపర్చుకుని మీ పుత్ర పౌత్ర పారంపర్యంతరం ఆ చంద్రార్క స్థాయిగాను దానాదివినమయ విక్రయంబులకు యోగ్యమైనట్టు అనుభవించేది ఇందుకు తురకలు తప్పితే మక్కాలో పీరులకు తప్పినట్టు. ఇందూ లా తప్పితే గోహత్యచేసినట్టు

(వి-వి)—

సమగ్రము వ్రాతమంచిది. తప్పులు లేవు శైథిల్యముకలదు గ్రంథపాతములు లేవు

కృష్ణరాయపురమని పేరుగల యగ్రహారమున చెరువులకు మరమ్మతు చేసి నీటివసరు కల్పించుటకు "రాజా మహాసింగు ఖిల్లేదారు చంద్రగిరి" అనునాతడు మజుకూరు వీరం రెడ్డి, బారి రెడ్డి, పాకాల వెంకటు రెడ్డి, కరణం పాపయ సిద్ధయ మొదలయిన కాపుకరణాలకు వ్రాయించి ఇచ్చిన దశబంధపు పట్టాయిది శా శక 1634 సం॥ నాటిదిది

No. 2626. కోలగంరాజస్థాన వివరము

KŌLAGAMRĀJASTHĀNAVIVARAMU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 4 Lines, 17 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 232 B of the ms described under D No 1737

Incomplete

A small prose work giving particulars of the relations of Rājā Rāmavarma, Rājā of Cherakkal Kōlagam with East India Co in the year 907 of Kollam Era

Beginning

వళ్లికోలగం అనిన్ని, పుదుప్పళ్లికోలగం అనిన్ని, ఉదయమంగలత్తుకోలగం అనిన్ని మూడు కోలగాలున్ను చిన్న దినములలో అ-దులో పళ్లికోలగమందు జనులు వృద్ధి అయినందువల్లనూ—

End :

మరిన్ని రెండూ సంవత్సరంకాగానే మరిన్ని ఇక్కేరివారు జనమున్ను మాదాయి వచ్చి చేరినప్పుడు, సుధారించుకొని అనేక ద్రవ్యమువల్లను యిచ్చి వాణ్ణిపోచేసి ఆ ద్రవ్యముకూడి రాగలందులకు—

(పి-పి)—

అసమగ్రము వ్రాతతిన్నసిదే కానిభాషబాగుగా తెలియరాకున్నది శైథిల్యములేదు గ్రంథపాతముగలదు

చెరక్కల్ కోలగం సంస్థానపు రా॥గు రామవర్మయను కేరళరాజు ఈస్టిండియా కంపెనివారిని సహాయేముకోరుట, కంపెనీవారి పటాళమునకు తలచ్చేరిలో స్థలమిచ్చుటయున్నగు విషయము విందు వ్రాయఁబడినవి కొల్లం 907 సంవత్సరములో కంపెనీవారికి స్థలమిచ్చినట్లు వ్రాయబడినది

No 2627. నెల్లూరి రాజ్య ప్రశంస

NELLŪRIRĀJYA PRAŚAMSA

Substance Paper, size, 13½ × 8 inches Pages, 3, Lines, 31 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, not good and not free from mistakes

Begins on fol 6 B of the ms described under No 032

ˇncomplete

This is a brief account of Nellore and its rulers with their dates

Beginning

ధీరుఁడైధరయేల అప్ప (తిరు) కాళదేవుఁడు
అ(తి)క్కనాయకు డేల తేజమెసగ
మన్మసిద్ధనయేల మహిమతో దీపించ
దాడినాగనయేల ధర్మశీలి
మనుగండ గోపాలమనుజాధిపతిగాగ
స్వర్ణశ దేవుఁడు సర్వనేల
గోపినాథుండేల గుణపయోరాశియై
రమణతో శ్రీరంగరమణుఁడేల
మ ప్పిరి తగనేల ముదముతో దురకేల
తక్కనవకకొన్న దినములేల
నీవు యేలమీతండ్రి మర్యాద లెల్ల
క ుగ నేలితివందరికంటెమించి
శరధిగంభీర సంగమక్ష్మాతలేంద్ర ॥

* * * *

End ·

పోలయ వేమనపాలుపార పణ్ణండు
ప్రజ్ఞనేలెను ప్రజాపాలనమున

ఆ వెన్క ముప్పది అనపోత వేమన
వన్నెవాసికి నెక్క వసుధలోన
ధర్మాత్ముడన వేమ ధరణీ కళత్రుండు
పదియునేనిటుభూమి పదిలపరచె
ఏలె కోమటివేమ యిరువదియేనేండ్లు
రాచవేమన నాల్గు రమణయేలె
పదునాలుగేండ్లను శ్ర సముగ
కొమరగిరేలెను సమయుడాక
సప్తసంతానము ..
భంగి నూరేండ్లు నేలినారు ॥

* * * *

ఏలె మీతండ్రి మర్యాదలెల్లనీవు
కలుగ నేలితివంధరిగంటె మించి
శరధి గంభీర సద్గ్రామ

(వి-వి)—

అసమగ్రము వ్రాత మంచిదిగాదు తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు గలవు

నెల్లూరు పట్టణ ప్రశంసయు నాపట్టణమేలిన రాజులకాలమును నిందు బేర్కొన బడినవి

No 2628 వేమారెడ్డి చరిత్రము

VĒMĀREDDICARITRAMU

Substance Paper, size, 12½ × 8 inches Pages, 15 Lines, 21 and 22 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, good but not free from mistakes

Begins on fol 191*a* of the ms described under D No 1031

This is a biographical ccount of Anavēmā Reddy who succeded Anapōtā Reddy Anavēma is known as Dharma Vēma and the work describes the charities of Anavema together with the story of Parusavēdi

Complete

Beginning:

"The following paper contains some account of the Vema Reddees"

చాళుక్యవంశపు రాజుల యేలుబడి అయినతరువాతను చోళరాజులు శాలివాహన శక వర్షములు ౧౦౭౮ అగునప్పుడు ఆంధ్ర కళింగ దేశములు సాధించి గంగా కావేరి

మధ్యస్థము అయిన దేశమునుయేలుచున్నండి శీతాంతము గ్రామము శ్రీ శీతేశ్వరస్వామి వారికిన్ని శ్రీ బిందు మాధవస్వామి వారికిన్ని శ్రీ రామస్వామి దేవరవున్ను సమస్త ఉత్సవములకున్ను రంగభోగములున్ను జరిగేయందులకుగాను నడిపిస్తూ ఉండేవారు ఈ దేవాలయములలోను సేవచేస్తూఉండేటి దేవదాసీలకు ఈ గ్రామముక్రిందవున్న పల్లెలు అల్లసాని పల్లెకు ప్రతినామమైన గుడిపాడున్ను అంకసాని పల్లె, సానే పల్లె ఈ పల్లెలు మూడున్ను వసతులుగాను జరుగుతూ ఉండేవి

End

ఆయన ప్రభుత్వంలోను ఈ శీతాంతము గ్రామము గ్రామముక్రింది మజరాపల్లెలు సానేపల్లె ముమ్మడివరపు పాటికిందనున్ను అలసానిపల్లె అనే గుడిపాడు ఇలపర్తిలోనున్ను అంకసానిపాడు ఆ రేది రామన్న పాలెము లోనున్ను, కలిసిపోయినవి

* * * *

ఇక్కడపండే ధాన్యాలు—

౧ వడ్లు
౧ అనుములు
౧ మినుములు
౧ ఆముదాలు
౧ పొగాకు
౧ జొన్నలు
౧ అలచందలు
౧ సజ్జలు

(వి-వి)—

సమగ్రము. వ్రాత మంచిది తప్పులున్నవి శైథిల్యముకలదు గ్రంథపాతములు లేవు

కొండవీటి రెడ్డి రాజులలో రెండవవాడైన అనపోత వేమారెడ్డికి తర్వాత రాజ్యమేలిన ధర్మవేమారెడ్డి కాలమునవొక బ్రాహ్మణునికి పరుసవేది దొరికినట్లును తన్మూలమున లభించిన ధనముచేత నా ధర్మ వేమారెడ్డి యనేక ధర్మకార్యము లొనర్చినట్లును ఈ చరిత్రలో వ్రాయబడియున్నది

No 2629 నల్లందిగల్ వంశమువారి ప్రశంస.

NALLANDIGALVAMŚAMUVĀRI PRAŚAMSA

Substance, palm leaf Size, 17½ × 1½ inches Pages, 18 Lines, 5 on a page Character, Telugu Condition injured Appearance, old Mode of writing, fair almost free from mistakes

Complete

This Sīsa mālika which goes in the name of Ayyavārayya contains many historical events Ayyavārayya son of Tirumalācārya belongs to Nallandigal family Śēsārya, Venkata Rāghavācārya and Kastūri Rangamantri who served under Cokkanāthanāyāka of Madura are his brothers One of his ancestors brings back the image of God Ranganatha to its proper place Srirangam from Malabar where it was hidden for sixty years

Beginning

సీసమాలిక: శ్రీ యలమేలు మంగాయతోరస్స్థిత
శస్త కస్తూరికా సారమిళిత
పరిమళలహరీ విభాస్వర కౌస్తుభ
హార విశాలరమ్యోరవక్ష
ఫణినగాధ్యక్ష దివ్యత్కరుణాకటా
క్షాజ్ఞత ధన కనకాశ్వమత్త
దంతావళభట ప్రతాన ముఖ్య సమస్త
వస్తువైభవధుర్య ప్రకటశౌర్య
వనరాశి గాంభీర్య వైష్ణవకులవర్య
ధరణీధ్రధైర్య ప్రతాపసూర్య
యాలకింపుము భవదన్వయ సంజాత
విఖ్యాత పౌరుషవృత్తులెల్ల

* * * *

మీకు మున్నుత్తమువారు నావొక విప్ర
కలరు నమ్మేటి నెయ్యంబు చెలఁగఁ
దనశిష్యులందు నుత్తమగుణాఢ్యుండైన
నల్లంది ఘుళ్యాంశ నారణేంద్రుఁ
బిలిచి ఖ్యా శ్రీరంగ తలము మ్లేచ్ఛాక్రాంత
మైనచో నున్న యనర్ఘ మనుచు
రంగవల్లభుని కేరళభూమిలో డాచి
యరువదియబ్దంబులాయె గనుక
నీ తురుష్కులఁ బొంచి యిచ్చటకారఁగ
భర్తను దోడ్తెచ్చు పాటినేర్పు
మఱియొకనికి లేదు మంత్రశక్తి గల్గి
రూఢభునీవొకు నొనరునీదు

వల్ల నీ కార్యము వశ్యంబు సేయుమీ
  నావిని పూని మంత్రంబుఁ బలిమి

*   *   *   *

మదనసన్నిభమూర్తి మహితగుణస్ఫూర్తి
  నయపేటి సరసాభినయకిరీటి
తిరుమలాచార్యుఁ డర్థిజన చింతామణి
  సంతత పూజిత చక్రపాణి
అతఁడు నానాటికి నమితకీర్తి వహించి
  తుంబురు నారదాదులను బోలి
హరిభక్తినిరతుఁడై పరమసంకీర్తనల్
గానంబు సేయుచుఁ గలిమి చెలఁగి
  శ్రీరంగరాయలవారి సమ్ముఖమున
నభినయ విద్యారహస్యమెల్ల
  మెఱయించి యభినయ సురథాణియను పేరు
  గైకొని నవరత్న ఖచితభూష

*   *   *   *

చెలఁగెదు పాకుల లింగభూపతిచేత
  బహుమతుల్గైకొని పాండ్యనృపతి
యగు విశ్వనాథ నాయనివంశకర్తయౌ
  ముద్దువీరావనీ విభుని చొక్క-
నాథభూవిభుని చెంత సమస్త విద్యలు
  వినిపించి సన్మాన వితతిగాంచి

*   *   *   *

  అయిమెలంగెడు వెంకటాంబయందు

*   *   *   *

కులకించు వా తెలుఁగలిగి మన్మథమన్మ
  థాకృతివైన నిన్నందు వెనక
శ్రితజనసంస్తుత్య శేషయామాత్యుఁబ
  ర్వతధైర్య వేంకటరాఘవార్య
ఘనకీర్తి నిస్తంద్రు కస్తురిమంత్రీంద్రు
  వారు తేజోరూప వైభవముల

*   *   *   *

తమ్ములైనీకు జిత్తమ్ములలర
    సేవచేయుచుఁ బాండ్యసింహాసనస్థుఁడై
దక్షిణరాయలై తనరు విజయ
    రంగచొక్కనృపాలరత్న సమ్ముఖమున
నాప్తులై మిత్రులై యధికులగుచు
    గొప్పగా వారిలో గుణఖనియైన వేఁ
కట రాఘవాచార్యుఁగదన శౌర్య
    మెల్లనే పాండ్య భూమీపతి చేపట్టి
తారహారములు రత్నాల సరులు

End

    నీ గుణావళులు వర్ణింపగ శక్యమా
భారతీపతి బృహస్పతులకైన
    నేర్చినమాత్రంబు నేరచి యుంచితి
నైనవయ్య జగన్నుత నయ
    జగతిలో నాన్గరు చక్రవర్తులు సదా
ర్గురు రాజులఖిల భూభరముదాల్చి
    కీర్తి గన్నట్టి తీకృతివల్ల నీకు శా
శ్వతకీర్తిగల్గె నాచంద్రతార
    కముగ నీయన్వయ క్రమము వర్ధిలుగాక
కవిజన సకల భాగ్యప్రదాత
చెలగు కందాడ వరద దేశికవతంస
    తిరుమలాచార్యునికు మారస్ఫురదుదార
యర్థమందార యయ్యవారయ్యధీర
    ధరణి వర్ధిల్లు మాచంద్ర తారకముగ

(బి-బి)—

సమగ్రము వ్రాఁత తిన్ననిది తప్పులు లేవు శైథిల్య గ్రంథపాతములు గలవు.

నల్లందిఘళ్ వంశమువాడును, తిరుమలాచార్యుని పుత్రుడును, శేషాచార్యుడు, వెంకట రాఘవాచార్యుడు, కస్తూరి మంత్రి, యను వారికి అగ్రజుఁడునగు అయ్యవారయ్యయనువారిపేరఁగల యీ సీసమాలిక యెవ్వరు రచించిరో తెలియఁగారాదు ఈ అయ్యవారయ్య సోదరులు పాండ్య మండలాధీశుఁడగు విజయరంగ చొక్కనాథ భూపాలుని కాలమువారు చాలధర్మకార్యములు చేసినవారు ఈ వంశమున పూర్వుఁడు

హూరత్రాళ్వారి శిష్యుండయి మహా మాంత్రికుండయి, తురకల తఖ్ఖవలన మళయాళ దేశమున దాచబడిన రంగనాథస్వామిని గొనివచ్చి మరల శ్రీరంగమునఁ బ్రతిష్ఠించినాఁడట

No 2630 పెదళ్గరి విజయము

PEDALGARIVIJAYAMU

Substance, palm leaf Size, 18 × 1½ inches Pages, 32 Lines, 5 and 6 on a page Character, Telugu Condition injured Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins fol 1*a* The other works herein are—17*a* Mādhavadala (Vanavihāra) Vacanamu, 20*a* Sēsāryōdāharanamu

Complete

This work is described in R 126

Beginning

ఉ॥ పోటరినంచుఁ దాసహాజిపుత్త్రిడొకానొకనాఁడు తూరుపుం
బేటకుఁజేర తంజపుట భేదనమండలి విఘ్నచక్రపుం
గోటకు లగ్గ లెక్క మదిగోరి కఠోర వజీరకోటికిన్
హాటకటంకముల్ బిరుదులైన సరాబు వరాలు మాడలే
ర్పాటుగ కేడెములిమ్ముఁగు బట్టెసముల్ దగువాల్ నెతా౦ఖాల్ ॥

End

సాలములోన జాంగటులు చాటుగ బంచి భజించి రాజగో
పాలునకున్ రథోత్సవముబల్ తిరునాళ్ళఘటించి నిత్యల
క్ష్మీలలనా విహారుడయి చెన్నువహించుచు ముద్దువీర భూ
పాలు పెదళ్గరి ప్రభుడపారశుభోన్నతి ఖ్యాతి వర్ధిలున్

(వి-వి)—

సమగ్రము వ్రాతమంచిది తప్పులంతగాలేవు. శైథిల్యము గలదు గ్రంథపాతములు లేవు

ఇది ఆర్ నెం 126 రున వర్ణితము

ఇందలి గ్రంథాంతరములు—17 a మాధవదళ (వనవిహార) వచనము 20 a శేషార్యోదాహరణము

No 2631. భరతఖండ దేశాది వ్యవస్థ

BHARATAKHANDADĒSĀDI VYAVASTHA

Substance, palm leaf Size, 8½ × 1½ inches Pages 36 Lines, 6 on a page Character, Telugu Condition, very much injured Appearance, old Mode of writing not good and not free from mistakes

Complete

This is a description of countries, rivers, mountains, and sacred places in India in sanskrit with Telugu commentary

A long list of Sanskrit books at the end of this work is annexed

Beginning

ఏతస్య ప్రమాణం బ్రహ్మాండపురాణే మహేశ్వర నారద సంవాదే షట్పంచాశద ధ్యాయే

శ్రీ నారదః—

గంగాధర నమస్తుభ్యం కృపయాదీనవత్సల
భవ్యన్న దేశమానంతు తదంతర్గత మస్తునః ॥
తదంతర్గత శైలానాం నదీనాం జననం తతః।
తతస్తత్ క్షేత్రనామాని క్షేత్రాధిపతినామచ ॥
తత్తద్దేశ విభాగాంశ్చలివ శిష్యస్యమేవద।

శ్రీ మహేశ్వర —

శ్రుణునారద వక్ష్యామి దేశానాం దీర్ఘలాఘవమ్।
సర్వేషామేవ దేశానాం త్రింశదో్య జనకంమతమ్ ॥
వైశాల్యం పంచదశకం బ్రహ్మద్యైర్నిగ్మితంపురా।
శిలాగిసేతుపర్యంతం అశీత్యష్ట సహస్రకం।
యోజనంనను విజ్ఞేయం దీర్ఘమానం సునిశ్చితం।
పూర్వపశ్చిమ యోస్సంధో్యః యోజనాష్టశతైస్సహ ॥
చత్వారింశద్యుతం మానం యుగేశాస్త్రి వినిర్ణయం
అంగవంగాది నామానిషట్పంచాశ సఙ్ఖ్యకంవిదు ॥

* * * *

త్రిమతస్థవిద్వద్భిః పూర్వం నిర్ణీతగ్రంథం దృష్ట్వా విచార్య నిశ్చితం జంబూద్వీప షట్పంచాశద్దేశ నిర్ణయ దీర్ఘ యోజనసహిత గౌప్రమాణం నవఖండం కృత్వాతత్తద్దేశ విభాగంచ ఏకైకఖండే షడ్దేశ ప్రమాణసంఖ్యా, తత్తద్దేశస్థనదీ పర్వతక్షేత్రాణాం నిర్ణాయక గ్రంథం తదేవ వివృణ్మహే —

శిలాయా దక్షిణేభాగే కాంభోజం ప్రథమం విదుః।
దక్షిణే అంగదేశ క్ష్మీరసంజ్ఞకం ॥
అంగస్య దక్షిణే దేశే కళింగం పరికీర్తితం।
తత్పశ్చిమేతు వంగంస్యా ద్వాయవ్యాం కామరూపకమ్ ॥

End

మధుర చొక్క నాథ మీనాక్షి దక్షిణ తిరుపతి అళగిరి సుపురంగా క్షేత్రం సింహాచలానికి సప్త నదీ గళోత్పత్తి పర్వతం, మలయ పర్వతం దక్షిణ త్రికూటం గంధమాదన క్షేత్రం రామేశ్వరం దర్భశయనం నవపాషాణం 64 తీర్థ మళయాళాది పరశు రామ నదీ గోమతీ నదీ క్షేత్రం అనంత శయనం పద్మనాభం భగవతి కన్యాకుమారీ కుక్కుట పర్వతం ఉడుపి సుబ్రహ్మణ్య క్షేత్రం అంతుఖండం F

(వి-వి)—

సమగ్రము వ్రాతమంచిదిగాదు తప్పులున్నవి శైథిల్య గ్రంథ పాతములు చాలా కలవు.

ఇందు భరతఖండమందు నగరముల దేశములు, నదులు పర్వతములు, పుణ్యక్షేత్రములు తెలుపబడినవి సంస్కృత శ్లోకములు తద్వివరణముగలవు గ్రంథాదిని 5 ఆకులలో కొన్ని సంస్కృత గ్రంథముల పేళ్లు గలవు

No. 2632. మక్షికాచలేశ్వరము దేవస్థానపు—కైఫియతు

MAKSIKĀCALĒŚVARAMUDEVASTHĀNAPU KAIFIYATU

Substance, paper Size, $12\frac{1}{4} \times 7\frac{7}{8}$ inches Pages, 5 Lines, 19 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 90 *a* of the ms described under D No 1837

Complete

This is a Telugu translation of Sanskrit Maksikācala Mahātmyam which consists of 12 adhyāyās The endowments and accounts of the Dēvasthānam are also given The name of the author is Namaśśivāya Pillai

Beginning

కైఫీయతు దేవస్థానం, మక్షికాచల పర్వతం మరకతేశ్వరులు మరకత నాయకీ ॥

పూర్వం కైలాసమందు వాయువు భగవాన్లకున్ను శేషభగవాన్లకున్ను సంవాదం కల్గి నీవు పెద్ద నేను పెద్ద అని వాయుభగవాన్లవల్ల శృంగములు అదలి.

End

ఈ స్థలానకు ధర్మకర్తగా నమశ్శివాయ పిళ్లె అనేవారి ధర్మం విస్తారంగా ఉన్నది స్థల పురాణం ౧౨ అధ్యాయాలున్ను ఈ స్థలం వరిమానం లెఖ్ఖ యిచ్చినది—

(వి-వి)—

సమగ్రము వ్రాంత బాగున్నది శైథిల్య గ్రంధపాతములు లేవు

ఇందు సంస్కృతమునఁ బంౢ్రెండధ్యాయములుగల మక్షిశాచల మాహాత్మ్యము తెలుఁగు వచన రూపముగా వ్రాయఁబడియున్నది మరియు నా దేవస్థానపు స్థితి గతులును నాదాయ వ్యయములను దెలుపఁబడియున్నవి దేవస్థానపు ధర్మకర్తయగు నమశ్శివాయ పిళ్లైవల్ల నీ యూపదంశము తెలిసికోఁబడినట్లు చివర వ్రాయఁబడియున్నది

No. 2633. మట్లవంశ రాజప్రశంసా పద్యములు

MATLAVAMŚARĀJAPRAŚAMSA PADYAMULU

Substance, paper Size, 9⅜ × 7⅝ inches Pages 7 Lines, 26 on a page Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 9*a* of the ms described under D No 380

Incomplete

This Śisa Mālika describes the glories of Kumārānānta Bhūpāla of Maṭla family and his ancestorswho ruled at Siddhvatam in Cuddapah district The name of the author is not known

Beginning

సీ శ్రీమించు రవికుల సింహాసనాధీశ
దీనార్థి కవిపద్మ దీప్తమిత్ర

* * * *

ఇంద్రనందన విశోధీంద్ర విశ్రుతమాన
మానవాధీశ కుమారనంత
రాజ విద్యాభోజ రమ్యభోగ బిడౌజ
యవధారు విన్న కుంబలఘుచరిత
మీమట్ల వంశంబు మేదిని వెలయంగ
నెల్లమ రాజయ్య వేడ్క మెలసి?
బలువైరితతులను భండనంబునఁ గెల్చి
సిద్ధవటుంబు ప్రసిద్ధికెక్క

* * * *

తాత తండ్రులకీర్తి ధరణిపై వెలసెను
యిపుడు దేవరచర్య లెంతు వినుము
కలితగండర బాలశావేరివల్లభ
కటకపురిచూరకారబిరుద
రిపుగజసింహ కాశ్యపగోత్ర పావన
మతివరానంత కుమారవంత.

End :

ఉ కోడిగమింతెగాక తనకు న్వయపెక్కడి దమ్మ నేత్రమున్
వాడిగదమ్మ పంటఁ బగపట్టినవాఁడు సుధాధరింబును
ద్దీడుగదమ్మ యీ శిశువు కెక్కి వల్ప్రలక్ష్మి యాడికవ్
వేడుకలాయె మట్ల తిరువెంగళనాథు ననంత శౌరికిన్

(ని-వి)—

ఈ పుస్తకము వ్రాఁతమంచిది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతము గలవు

ఇందు సీసమాలిక మాత్రము పుటబున్నది అది కుమారానంతరాజ ప్రశంసాత్మకము తిరువెంగళనాథుని గూర్చినదియు, కుమారానంతుడు వెంకటరాయ భూపతి, అనంతుడు, ఎల్ల భూపతి మొదలుగా సిద్ధవటము నేలిన రాజుల చరిత్ర వర్ణనాత్మక పద్యములిందుఁగలవు

ఇందలి గ్రంథాంతరములను డి నె 380 యున జూచునది

No. 2634. మట్లవారి ప్రశంస

MATLAVĀRIPRAŚAMSA

Substance, paper Size, 13½ × 8 inches Pages, 4 Lines, 30 on a apge Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing not good and not free from mistakes

Begins fol 1*a* The other works herein are 3*a* Cāṭupadyamulu, etc Complete

Some stray verses describing the glorious deeds of Tiruvengalanātha and Kumārānanta of Maṭla family The name of the author is not known

Beginning .

సీ గుత్తి దుర్గాశక్తిఁ గూడిన మన్నీల
పోకార్చ నేరాజు భంగపఱచి (?)
అరసిపోవఁగ గొల్లలాడించె నేరాజు
పటుశక్తి నుదయాద్రి పట్టణంబు
సాధించె నేరాజు చలపట్టి భుజబలో
ద్వల్లీల పోరుమామిళ్ల పురము
కామలాపుర భయంకర వప్ర మేరాజు
విక్రమ క్రమరూఢి నాక్రమించె
నతడు తగుబద్దివోల్పట్టణాభిధాన
మాతృసామైక (నామైక) లక్ష్మాంబికాతటాక ?
వేంకటేశ ప్రతిష్ఠాది వివిధసుకృత
శాలి తిరువెంగళ క్ష్మాపాలమౌళి ॥

End

సీ. ఏ రాజు ముత్యాల ధారుణిం గైకొనె
ధీరుండైతనదు కరాంబుజమునను
ఏ రాజుతాత దుర్వారగర్వబలశక్తి
ఎనుఘలో రావిళ్లవారిం గెలిచె
ఏ రాజు గన్నయ్య శూరుండై నడచెను
ధారుణీస్థలిదు నేదార్లమీంద
ఏ రాజు తన కెందు నెదురులే కేలెను
గువల యుంబున రాచకులమునెల్ల
అనుచు నీభట్లు దిక్కులవినుతి సేయ
మన్నరుక్కీలు రాజులు నిన్ను గొలిచి
నీకు శరణని ప్రాణముల్నిలుపుకొనిరి
మట్ల తిరువేంగళేంద్రు కొమారనంత ॥

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిదిగాదు తప్పులుగలవు శైథిల్య గ్రంథపాతములు చాల గలవు

మట్లవంశ ప్రభువులగు తిరువేంగళనాథునియు, కుమారనంత భూపాలునియు వీర కృత్యాదికములను వర్ణించు చాటుపద్యములిందు గలవు కర్త వేరెఱుంగరాదు

ఇంచలి గ్రంథాంతరములు—3 A చాటుపద్యములు వగైరా.

No 26 5. మన్నారుగుడి కైఫియతు

MANNARUGUDI KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 23 Lines, 18 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 141*b* of the Ms described under D No 1737

Complete

The greatness of Mannārgudi as a sacred place from Vāmanapurāṇa is described in Telugu prose It contains statements of in come and expenditure of this temple

Beginning

పూర్వంకృత యుగమందు బ్రాహ్మ కాంచీపురంలో అశ్వమేధయాగంచేసెను ఆ యాగానికి వసిష్ఠులు, వ్యాసులు, నారదుడు మొదలైన మహామునివీరు మొదలయిన ముప్పై కోట్ల దేవతలు.

End

వాలీసు ధొరగారున్న ఈ స్థలానికి రాయజీగారిచట్టం తీసివేసి ఈ సీమలో ౧౦ కలాల్కు పు॥ వంతున మకమ మిరాసీకల్లచేసిరి గనుక వారు దయచేసిన మిరాశీల వల్లను ఉత్సవ రథోత్సవములును ధూపదీపనైవేద్యములును నట నాటకశాలలున్న నడుస్తున్నవి ఈ చొప్పున యీ స్థళపురాణికులయిన శ్రీనివాసాచార్లగుండా తెలియసయ్యె వ్రాసినది గుమాస్తా నిట్టులనాయాన

(వి-వి.)—

సమగ్రగ వ్రాంత మంచిది తప్పులులేవు శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు వామనపురాణమందలి మన్నారుగుడి స్థలమాహాత్మ్యము వచనరూపముగానున్నది యితియా నాపుణ్యస్థలపు చరిత్రాంశములును నాదాయ వ్యయములునుగూడ వ్రాయబడినవి

No 2636 మళయాలపు రాజుల వృత్తాంతము

MALAYĀLAPURĀJULAVRTTĀNTAMU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 10 Lines, 18 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 195*a* of the ms described under D No 1737

Complete

A kaifiat giving an account of some kings of Mal~bar and their family customs

Beginning

కోళికొట్టు రాజు మొదలయినవారికి నడవబడ్డ పద్ధతులు, నిబంధన కైఫియతు ॥

యాదాస్తు — మళయాళంరాజు జాతివగైరా అగపడుము కొచ్చిరాజు పెరుమ్పయం గాడు రాజులు వెప్పూరు రాజులు, కోట్టయం రాజులు కురుంబనాయి రాజులు ఈ రాజులు క్షత్రియులని చెప్పబడుతున్నారు

End ·

ఆ ఆయుధం బయట ఒకరికంటికి అగపడేదిలేదు రాజగృహముందుండి దేవాలయ అంబలములో పుండిచ్చినంబూరీలు పూజచేస్తూవుండేది పట్టంకట్టే కాలమందు పట్టాధికారి అయిన రాజపురుషుడు వకసారి కండ్లచూచేది

(వి-వి)—

సమగ్రము. వ్రాత బాగుగానున్నది గాని భాష నిర్దుష్టముగాదు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు మళయాళ దేశీయులైన కొందరు రాజులవంశ మర్యాదలు చెప్పబడినవి.

ఈ కైఫియతులో మళయాళ భాషకూడ కలసియున్నది.

No 2637 మహారాజ చరిత్రవ్యాఖ్య

MAHĀRĀJACARITRAVYĀKHYA

Substance, paper Size, 13¼ × 8⅜ inches Pages, 51 Lines, 31 on a page Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing not good and not free from mistakes

Begins on fol 15*b* The other works herein are 1*a* Ratnakāra granthaṭika 41*a* Vəmsānukrama darpana ṭika

Complete

This is a genealogical account of Mākarāju family of Kārveṭinagar from Rāyarāju down to Kumāra Rāmabhadrarāju to whom this work in five ullāsāsas has been dedicated The author Kavisārvabhauma Śrinivāsakavi is a decendent of Jagannādhaguru

Beginning

శ్రీ మహాలక్ష్మీ స్తనమండలమందు పూచబడ్డ కస్తూరి కాద్రవము చేత ప్రకాశిస్తూ ఉన్నట్టువంటి వక్షస్థలము గలిగిన శ్రీ కృష్ణదేవుని మందహాసము మీకు సర్వోత్కృష్ట సంపదలు యిచ్చుగాక

* * * *

సర్వోన్నత వైభవము చేత దేవేంద్రుని దుర్వారమైన గర్వము నపహరించుచున్న సూర్యవంశ మహీపతులకు నివాసమై కల్యాణ వేంకటనాథ జన్మస్థానమైన రాజధాని యొక్కటి ధాత్రీతలంబుపై విలసిల్లుచునుండు కళ్యాణపు రాఖ్యను

* * * *

సూర్యవంశమనే క్షీరసముద్రమునకు పూర్ణచంద్రుడైన శ్రీమాకరాజు వినయ నయయుక్తుండై సమాశ్రిత జనకల్పవృక్షంబైన శ్రీరామరా భూదేవి శ్రీదేవుల చేత నారాయుడివలెనే యామిచేతను సంపత్తుచేతనున్ను సర్వోన్నతుండై యున్నాడు 14
ఆ రామరాజు యెటువంటివాడంటేను

* * * *

ఈ విధమున సరసకవి వర సంతోషజనక రసికుండై సమారబ్ధ కావ్య నిర్మిద్రుండైన మాకరాజ కుమార రామభద్ర రాజ భూపాలుని యొక్క వదనారవింద మరందాయమానమైన రసవాక్యసంశ్రవణ సంజాత కుతూహలుండై తదీయ మనోరథ పూరణంబె పరమ ప్రయోజనముగా తలచుచున్నవాడున్నై శ్రీవేణుగోపాల కృష్ణస్వామి చరణారవింద మరందపాన సంవర్ధిత కవితాచాతుర్యధుర్యుండై నిఖిలప్రబంధ పరిశీలన పరిమళితాంతఃకరణుండై రాఘురాయదత్త వాది గజేంద్రకేసరి బిరుదాంక జగన్నాథగురు పరకులీనుడై సర్వలోకప్రసిద్ధ కవి సార్వభౌమాపర నామధేయుడుకల శ్రీనివాస నామధేయంబుకల కవీశ్వరుండు సకలేష్టదేవతా గురుజన నమస్కారపూర్వకముగాను మహారాజ చరిత్రంబని నామధేయంబుగల ప్రబంధంబు రచియింప నారంభిస్తున్నాడు.

End

ఇవ్విధంబున సూర్యవంశ క్షితిపతి శ్రేష్ఠులు రామభద్ర రాజువల్ల పూర్వ కవుల చేత నిర్మితమైన ప్రబంధములను విని చూచి వర్ణింప బడ్డటువంటి లోకప్రఖ్యాతకీర్తి గలిగినటువంటిన్ని సుగుణ రత్నాకరులున్ను పూర్ణులయిన శ్రీరాజశ్రేష్ఠులు ఆ ప్రబంధమందు ప్రకటితమైన కీర్తిసోమమహోదయముగా ఆ చంద్రతారార్కముగా వృద్ధిపొందుదురుగాక ఈ కృతికి సదస్సునందు హర్షయుతుండై విని కవి సార్వభౌముని స్వర్ణమయమైన మణి భూషణవస్త్ర శ్రేష్ఠములచేత పండితమండలమందు సన్మానించి ... పెట్టిన వాడాయెను.

ఇట్లని శ్రీవేణుగోపాల వరప్రసాద లబ్ధకవితాచాతుర్య ధుర్యుండగు కవి సార్వభౌముని చేత విరచితంబైన మహారాజ చరిత్రంబను ప్రబంధంబునందు పంచమోల్లాసము

(వి-వి) —

సమగ్రము వ్రాంత మంచిదిగాదు తప్పులు చాలఁగలవు శైథిల్య గ్రంథపాతములు చాలఁగలవు

ఇది యాకరాజ కుమార రామభద్రరాజాంకితంబగు రాజవంశ చరిత్రము రాజరాజు మొదలుకొని కృతిపతివంశమున వెలసిన పూర్వరాజుల చరితము దీన వర్ణింపఁబడినది ఇది అయిదుల్లాసముల కావ్యము రామరాయదత్త వాది గజకేసరి బిరుదాంకుఁడగు జగన్నాథగురువరుని వంశము వాఁడును కవిసార్వభౌమ బిరుదాంకుడును నగు శ్రీనివాస కవిచే రచింపఁబడినది ఇది దండాన్వయరూపమగు తెలుఁగు వచనము ముద్రితము లేదు

No 2638 యాదవరాయ చరిత్ర

YĀDAVARĀYACARITRA

Substance, palm leaf Size, 11⅜ × 1¼ inches Pages, 17 Lines, 6 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing fair but not free from mistakes

Incomplete

This is a paraphrase to the Telugu poetical work Kālahastiśwara mahatmyam of Dhūrjaṭi The name of the author is not known

Beginning

శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యం సూచన చేయడమగుచున్నది ఇది యాదవ రాజ చరిత్ర మనిపించుకొనును ఈ కవీశ్వరుడు ప్రకృత గ్రంథ నిర్విఘ్నంకాఁగను సర్వమంగళాసహిత దివ్యలింగ భైరవ శ్రీదుర్గా గణాధిప ప్రముఖేష్టదేవతా ప్రార్థనచేసి ఈ కృతి కాళహస్తీశ్వరార్పణ చేసెదనని ధూర్జటికవి శివపద్యాంత వచనరచనానంతర

మందు పురవర్ణనము॥ పటాలు రెండువరకు॥ ఆ పట్టణేశ్వరుడైన కాళహస్తీశ్వరుడు యాదవరాజు భక్తితెలియుటకు, మిండజంగమ వేషధారియై ఆ రాజ నారాయణు వనవీధియందు చరించునపుడు ఒక కాంత మోహితయై తనకు నమస్కరించినం జూచి సంగమేచ్ఛకలవాఁ డయ్యెను.

End

38 వ కడపంక్తి. అళఘుయ చొక్కనాథశివుడ ల్లుడైన పాండ్యనృపాలు డుండగా అగస్త్యులు ద్రవిడభాషా కవిత్వముచెప్పి రాజుకిచ్చి వెళ్లె ఆ నృపతి ప్రభృతు లనేకులు వెళ్లినమీద తత్తుల్యుఁడు జనించిన నక్కీరాది కవులు పన్నిద్దరుండనంత శని మీనగతుండైన కరువుచే, తన ప్రజలు బాధలుపడగా నొక బ్రాహ్మణుడు దేశాంతర గతుఁడయిన సమయమందున ఈశ్వరుడా బ్రాహ్మణునికి ప్రత్యక్షమై కవిత్వంబు చెప్పి యిది రాజు కిచ్చితే మె వెయ్యి మాడలు ఇచ్చును అంతట కరువుపోవునని రాజునుజూచి స్త్రీకొప్పు సహజగంధంబని వలికిన నక్కీరకవి ఉల్లస వాక్యాలాడితే తిగ్గ శిష్యసి.

(ఇ-వి) –

అసమగ్రము వ్రాఁత తిన్ననిది వప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు గలవు

శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యమునకు ధూర్జటి రచితమున కిది తెలుఁగువచన సూచిక రచయితపే రెఱుఁగరాదు

No 2639 రంగరాయ చరిత్ర.

RAṄGARĀYACARITRA

Substance, Palm leaf Size, 11¼ × 1¼ inches Pages, 360 Lines, 50 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing good but not free from mistakes This work is printed

Complete

This is a complete work in three Āsvāsaś by Dittakavi Nārāyanakavi, son of Pāparāja kavi of Kāsyapagōtra The work deals with the glorious death of the famous hero Bobbili Rangārāyudu in a battle against Bussy, the French General The work is dedicated to Valrāju Rāma Bhūpāla of Narasarāopet in Guntur district

Beginning

శా॥ శ్రీమద్భూమి భవన్నవా * రుచిర శ్రీవాత్సవా మాంక సీ
మామధ్యంబున జేర్చి లోకవితతిన్మన్నించు ధన్యుండు లీ
లా మర్త్యాకృతి రాఘవుండు సుగుణాలంకారుమల్రాజు శ్రీ
రామారాయ వసుంధరాధిపుఁ గృపన్ రక్షించున శ్రాంతము౯

*   *   *   *

End

క. అని బొబ్బిలి రంగారా
యనృపాల చరిత్రమెల్లన నిమిషకలికిన్
వినిపించి నారదుండును
ననుమతిగొని చనియె నంతనంతర్హితుడై

* * * *

మాలిని

వనధినిభగభీరా వైరివన్యాకుఠారా
తనురుచి జితమారా ధర్మమార్గానుసారా
జననినుత విహారా సద్విచారా విహారా
కనకకుధరధీరా కాంతమాంబా కుమారా

Colophon

గద్య॥ ఇది శ్రీమత్కాశ్యపగోత్ర దిట్టకవివంశపవిత్ర యచ్చనామాత్య పౌత్ర పాపయరాజకవి పుత్ర శ్రీరామచంద్ర చరణారవింద ధ్యానపరాయణ నారాయణాభిధాన మణిప్రణీతంబైన రంగారాయ విజయంబను మహాప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము

(వి-వి)—

సమగ్రము వ్రాతమంచిది తప్పులు చాల గలవు శైథిల్య గ్రంథపాతములును చాల గలవు.

బొబ్బిలికోట రంగారాయుడు ఫ్రెంచి బుస్సీదొరతో యుద్ధముచేసి సకుటుంబ పరివారముగా వీరస్వర్గ మలంకరించిన చరిత్ర విషయము మూడాశ్వాసముల ప్రబంధముగా రచింపబడినది ఈ రసవత్ప్రబంధమునకు పిల్లి భారతమని ప్రసిద్ధి దిట్టకవి నారాయణకవి దీనికి గ్రంథకర్త ఈతడు కాశ్యపగోత్రుడు దిట్టకవి పాపరాజ కవికి బుత్రుడు గుంటూరు మండలమందలి నరసరావుపేటకు ప్రభువయిన మల్రాజు రామభూపాలుడే తత్కృతిపతి ఈగ్రంథము ముద్రితమయినది

No 2640 రంగారాయ చరిత్రము

RANGĀRĀYACARITRAMU

Substance paper size, 10¼×7 inches, Page 128, Lines, 25, & 26 on a page Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing fair but not free frm mistakes

Complete

Same work as the above

(వి-వి)—

సమగ్రము వ్రాతచిన్నదిది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు గలవు పూర్వమువలె

No. 2641. రంగారాయ చరిత్రము.

RAṄGĀRĀYACARITRAMU

Substance, palm leaf Size, 13 × 1⅝ inches Pages 125, Lines, 7 on a page Character, Telugu Condition, Slightly, injured Appearance, old Mode of writing good but not free from mistakes

Same work as the above

Beginning

(వి-వి)—

అసమగ్రము మొదటి రెండాశ్వాసములు మాత్రమే యిందు గలవు వ్రాత చక్కనిది తప్పులున్నవి శైథిల్యముగలదు గ్రంథపాతములు లేవు పూర్వముకోలె

ప్రథమాశ్వాసాంతమున నీ వ్రాతగలదు, "ఇది చెన్నాప్రెగడ కామరాజు ఒక ప్రతి వ్రాసుకోవడం అయినది"

No. 2642 రత్నగిరీశ్వరుల కైఫియతు

RATNAGIRĪSVARULA KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅝ inches Pages, 9 Lines, 19 on a page, Character, Telugu, Condition, fair Appearance, old Mode of writing fair but not free from mistakes

Begins on fol 92*b* of the ms described under D No 1737

In complete

This kaifiat gives the historical anecdotes and Stalamahatmya of Ratnagirīswara

Beginning

కైఫియతు దేవస్థానం రత్నగిరీశ్వరులు హారావళికేళి అమ్మవారు విట్టుకట్టి తా॥ తిరుచునాపల్లి సుబా॥

పూర్వం కైలాసమందు వాయుభ భగవాన్నకున్నూ శేషభగవాన్లకున్నూ సంవాదం తగిలి సకలమైన దేవతలున్నూ శేషభగవాన్లకు మనివి చెప్పినందున ఒక ఫణం తీసెను

End

రాజు అతిచింతాక్రాంతుడైవుండగా స్వామి ప్రత్యక్షమై నీవు వ్యసనపడవలసినది యేమి ఈ ఆరాధానకు నీవు పుత్రపౌత్రపారంపర్యముగా కావేరీ తీర్థం ౧౦౦౦ బిందెలు సత్యం

(వి-వి)—

ఆసమగ్రము వ్రాఁత బాగున్నది నిర్దుష్టము కాదు శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇది రత్నగిరీశ్వర స్థల మాహాత్మ్యమును ఇంకొంత యీ దేవాలయ చరిత్రాంశమును గల కైఫీయతు

No. 2643 రత్నాకరగ్రంథటీక

RATNĀKARAGRANTHATĪKA

Substance, paper Size, 13¼ × 8⅜ inches Pages 29 Lines, 30 on a page Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing, not good and not free from mistakes

Begins on fol 1*a* the other works here in are 15*b* Mahara jacaritra-vyakhya, etc

Incomplete

This is a paraphrase of Sanskrit " Ratnākaragrantha " giving the family history of the Kārvētinagar chiefs The author is kavi Kanṭhirava This contains 3 tarangas (chaptsrs)

Beginning

ప్రతి దినములయిందున్న సూర్యుఁడు ఉదయించగానే కిరణములచేతను మమ్మున్ను ఖండిస్తూ ఉన్నాడు అని కోపంచేతను కలుషమైన అంధకార సమూహములు గుంపుగూడి యింద్ర ధనుస్సుగల మేఘమనే వ్యాజంచేతను గర్జితమనేటి సింహనాదంతో కూడా సూర్యుణ్ణిగూర్చి యుద్ధంచేసేకొఱకు ఆకాశమార్గమును అడ్డగిస్తూ ఉన్నదని యెంచుచున్నాను

* * * *

End

కవి కంఠీరవ కవీశ్వరుడు రాజరాజుయొక్క ప్రార్థనచేతను కృతిని చేసి యిస్తున్నా ఆ రాజుకొఱకు ఆశీర్వాదం చేసెను 73

* * * *

ఆ ప్రకారం కంఠీరవ కవీశ్వరుడు తన కృతిని యిచ్చి రాజరాజుచేతను, వస్త్రాభరణాదులచేతను సమ్మానితుడై ఆరాజదత్తమైన యాందోళికను యెక్కి భద్రమృదంగాది వాద్యధ్వనులతోకూడా స్వగృహము ప్రవేశించెను

Colophon—

ఇది శ్రీ కవికంఠీరవ విరచితంబైన రత్నాకరమందు మూడో తరంగము. గ్రంథము స్సమాప్తః ॥

(వి-వి.)—

అసమగ్రము ప్రథమ తరంగము 231 పద్యము టీకనుండి గ్రంథముకలదు గ్రంథాదిని కొన్ని పద్యములు పోయినవి వ్రాంత మంచిదిగాదు తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు గలవు

కవి కంఠీరవ రచితమును, రాజరాజాంకితమును, రుద్రాజవంశ వర్ణనాత్మకమును నగు "రత్నాకరమను పద్యకృతికి దండాన్వయ రూపమగు టీక ది ఆ రత్నాకరము తెల్గు పద్యకృతి యేమో? ఉన్న గద్యము కవికంఠీరవునిది తెల్గునగలదు

ఆ తెల్గుగద్యము సంస్కృత గద్యమునకు తెలుగయినను గావచ్చును మూలరచనము మూడు తరంగములు గలది ద్వితీయ తృతీయ తరంగములు 82, 75 పద్యములు గలవి కాని, ప్రథమతరంగము 264 పద్యములు గలది నెం 2637 రు గల "మహారాజ చరిత్ర మనుకృతి, ఈ కృతి, తల్వాతి రాజవంశ్య వర్ణన గల రచనము కాని దాని రచయిత వేఱు

No 2644 రాచవీటి వీరభద్రస్వామి కైఫియతు

RĀCAVĪTIVĪRABHADRASVĀMI KAIFIYATU

Substance, palm leaf Size, 18 × 1½ inches Pages, 39 Lines, 6 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing not good and not free from mistakes

Complete

This is a stalamahatmayam relating to Rācavidu where the local deity Virabhadraswāmi is enshrined The names of those who made grant to the temple are found herein

Beginning

శ్రీలల రంగభక్తజన శేఖరుడై ఘల్లుఘల్లు ఘల్లనన్
జాలగ గజ్జెలందియ సందడిసేయగ భద్రకాళియున్
వేలనిపొంగి తన్మదిమెచ్చగ నాడుచు నెల్లప్రొద్దు మ
మ్మేలిన రాచవీటి శరభేశునుతింతు నభీష్ట సిద్ధికిన్

శ్రీ శరభావతారుండైన వీరభద్రు మహాత్మ్యంబు భాగవతాది సకల పురాణేతిహాసంబుల కేవల ప్రశస్తంబైయుండుగావున దక్షిణ కాశియైన యిమ్మాండవ్య క్షేత్రంబునను

End

హాలి ఉత్సవాలు నడిపిస్తున్నారు ఇదిగాక ఈ స్థలాల మహాత్మ్యమున్నుతవచ్చి పట్టిన్ని ఈ పత్నిండున్ను అలావిగదా వ్రాయించినాము. ఈ దేవస్థానం కైఫీయతు దరియాప్తి చేసేటందుకు కుంపిణీవారి సరదార్లు ప్రమోదూతనామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ 15 ఆ రాచవీడు స్థలంచేరి నిలిచి వీరభద్రస్వామి పూర్వోత్తరం విచారించినందున యీ ప్రకారం వున్న కైఫియతు వ్రాసియిచ్చినందున యీ కైఫియతు హుజూరుకు అంపించినారు ———— అగు నేటి కలియుగాబ్దంబులు

(వి-వి)—

సమగ్రము వ్రాత మంచిదిగాదు తప్పులున్నవి శైథిల్య గ్రంథ పాతములు చాల గలవు రాచవీడు అను గ్రామమున వెలసియున్న వీరభద్రస్వామి స్థల మాహాత్మ్యము, ఆస్వామి నారాధించిన, ఆదేశము నేలిన రాజుల తద్వంశీయుల చరిత్రములు నిందుగలవు

No 2645 రాయదుర్గపు ధొరల పూర్వోత్తరము

RĀYADURGAPU DHORALAPURVŌTTARAMU

Substance, paper Size, 9⅜ × 10⅝ inches Pages, 11 Lines, 20 on a page, Character, Telugu Condition, good apperance, new Mode of writing not bad free from mistakes

Begins on fol 1*a* The other work here in is 6*b* Votamūlamandira prasamsa

Complete

This is a transcribed copy of a Kaditham " from Local Records and gives the history of the chief who ruled Rāyadurgam after Krsnadēvarāya

Beginning

పూర్వం వేలూరు శ్రీకృష్ణ రాయంవారు దొరతనం యేలేటప్పుడు వెంకటపతి నారాయుడు అనే ఆయనకు రాయంవారు తన సముఖాన దళవాయితనం ఇవ్వడంచేత కొన్ని దినాలు దళవాయితనంచేసిన తరువాతను రాయలవారు కనమకిందను ఉండే చంద్రగిరి దొరతనం యిచ్చిరి దళవాయి వెంకటపతి నాయుడు చంద్రగిరి దొరతనం చేసుకొని ఎహుదినములు ఉండిరి

End

పట్నం ఇంగిలికులమువారు రాజ్యం అయినప్పుడు దొరలకుటుంబం పట్నం విడిచి రాయదుర్గానను తెచ్చి మూడు నెలలు రాయదుర్గంలోను ఉండిరి ఇంతలోను మొగలి వారువచ్చి ఊరు రాణా వేసుకొని రాజగోపాల నాయని పట్టుకొని గోలకొండకు పోయి గోలకొండలో వేసిఉండిరి ఏడాది గోలకొండలో ఉండెను ఆమీదట గోలకొండకు పరంగీలు వచ్చినపుడు రాజగోపాల నాయని పరంగీలు మంద్రోలు సాహెబు దగ్గరకు గుత్తికి అంపించిరి మంద్రోలు సాహెబువారు రాజగోపాల నాయని వారిని రెండు ఏండ్లనుండి గుత్తికొండమీద భోజాతో ఉంచినారు వీరి కుటుంబాలను ఆనాడే అనంతపురం కోటలో చవుకులో ఉంచినారు

(వి-వి)—

సమగ్రము వ్రాత మంచిది. తప్పులు లేవు శైథిల్య గ్రంథపాతములు లేవు

కృష్ణరాయల యనంతరము రాయదుర్గము నేలిన రాజుల చరిత్ర విషయ మిందు కలదు ఈ లైబ్రరిలోనే లోకల్ రికార్డ్సులోగల "కడిదము" అను వ్రాత పట్టమున కిది ప్రతిక

No 2646 వంశానుక్రమ దర్పణ టీక

VAMŚĀNUKRAMADARPANATIKA

Substance, paper Size 13¼ × 8 inches Page 21 Lines, 30 on a page Character, Telugu Condition, much injured Appearance, very old Mode of writing not good and not free from mistakes

Begins on fol 41*a* of the ms described under D No 2637

Complete

A prose work in one canto relating to the history ofthe Kārvētinagar family, written by Śri Śāilakavi of Bhāradwāja sagōtra and dedicated to Kāvēri Raju This seems to be a paraphrase of a Sanskrit work

Beginning

టీ॥ దయలకు యెల్లయైనటువంటి శ్రీ మహావిష్ణువుయొక్క మనస్సు అనేటి నల్ల కలువ సరస్సుకు వెన్నెలవంటి కాంతి కలిగినటువంటిన్ని అలలయొక్క కొనలచేతను కదులుతూవుండేటువంటి పద్మ వనమనేటి తెప్పయందు వుండేటువంటి మంచమందు విహారాన్ని పొందినటువంటి శ్రీ మహాలక్ష్మి, యొక్క కటాక్షములు అవాఙ్మనస గోచరమైన మీకు ఆచంద్రార్కముగాను శుభాన్ని చేసునుగాక

End

ఈ ప్రకారం శ్రీశైలకవి రాజోక్తముడైన ఆ కావేరిరాజుకు తాను చేసిన కృతిని యిచ్చి నవరత్నాలచేత దేదీప్యమానమైనటువంటి సువర్ణవల యాదుల చేతనున్ను యింకాతాను కోరిన మనోరథములచేతనున్ను బహుమానం చేయబడ్డవాడై సంతుష్టుడై ఆ మహారాజుచేత యివ్వబడ్డ దంతపు పాలకీనియొక్క భేరీ మృదంగ వాద్యములతోకూడా తనగృహాన్ని పొందెను

Colophon

ఇది శ్రీ భారద్వాజ కులజుడై కావేరి మహారాజు దయచేతను దినదిన ప్రవర్ధమాన మైన సకల మనోరథములు కలిగిన శ్రీశైల కవిచేత వ్రాయబడిన వంశానుక్రమ దర్పణం సంపూర్ణం

(వి-వి)—

సమగ్రము. వ్రాతమంచిదిగాదు తప్పులు చాలగలవు శైథిల్య గ్రంథ పాతములును చాలగలవు.

ఇది కార్వేటినగర సంస్థాన ప్రభువగు కావేరిరాజునకంకితమును, ఆకావేరి రాజు వంశమున, రామభద్రరాజు మొదలుగాగల ప్రాచీనరాజుల చరిత్రమును వర్ణించునదియు నగు నీ యేకాశ్వాస గ్రంథము, భారద్వాజ గోత్రుండగు శ్రీశైల కవిచే రచియింపఁబడినది ఇందు మూల గ్రంథము లేదు దండాన్వయ రూపమగు టీకమాత్రము గలదు ఈ గ్రంథము, రత్నాకర, మహారాజ చరిత్రములకుఁ దర్వాతిది మూలగ్రంథము సంస్కృతమున నుండఁబోలును

No 2647 వెలుగోటివారి వంశావళి

VELUGŌTIVĀRIVAMŚĀVALI

Subsatance, paper Size, 12¼ × 7⅜ inches Pages, 139 Lines, 19 on a page Character, Telugu Condition, slightly, injured Appearance old Mode of writing fair but not free from mistakes Printed

Begins on fol 260 of the ms described under D No 1737 Incomplete

A poetical work in Śiśa metre describing the genealogy of Velugōti Velama race the present zamindar of Venkatagiri Verses from other works are also inserted here

Printed by the Madras University Dr N VENKATARAMA-NAYYA, M A ,L T , has edited this book

Beginning

సీ ఆనమన గల్లను ఘనమైన పురమున
అనమనగంటి గోత్రాన్వయుండు
పొలుపొందు చేయూరి పోలిరెడ్డిసుతుండు
రంశేంబ్లుగట్టుక రేచఁడనెడు
పంచముం బును తాను బహుదినంబులనాటి
పాటిమీదటచేను పరగనపుడు
దున్నుచోనాగేటి తుదదాకి పైరాయి
పెగల నిక్షేపంబు బైటపడిన

* * * *

End

జయరట్నవారు, శలవోలివారు, చిరుకనూళ్లవారు, పెనుగొండ వారు, కోటపత్తి వారు, నీఁగివెల్లివారు, ఉలింతాలవారు, ఖులుసట్లవారు, పానుగంటివారు, గోసంగి వారు, నిడుమానివారు, నాదేళ్లవారు, కొప్పొళ్లవారు

(వి-వి)——

అసమగ్రము వ్రాఁతబాగుగా నున్నది శైథిల్యము గలదు గ్రంథపాతములు లేవు.

ప్రస్తుతము వేంకటగిరి ప్రభువులుగా పేర్వోలయుచున్న వెలుగోటి వంశ్యులగు, వెలమ రాచవారి వంశ ప్రతాపాది వర్ణనాత్మకమయిన చరిత్రగంథమిది ఇందు వెలుగోటి వంశమువారి ప్రతాపాది సుగుణ వర్ణ నాత్మకములగు పద్యములు పెక్కులు గలవు తుదిని కాకతీయ ప్రతాప రుద్రదేవుని సేనాధీశుల యింటి పేళ్లు వ్రాయబడినవి ఈ యింటి పేళ్లు గ్రంథారంభమున నుండదగినవి సేనాధీశులలో నొకరగు వెలుగోటి వారి విషయము విశేషించి వెలుపరచి తర్వాత వర్ణితమయి యుండవచ్చును

ఇది శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారి సంస్కరణమున మదరాసు విశ్వ విద్యాలయమువారిచే ముద్రింపబడినది

No 2648 వైశ్యగోత్రాది వృత్తాంతము

VAIŚYAGŌTRĀDIVRTTĀNTAMU

Substance, palm leaf Size, 16½ × 1½ inches Pages, 48 Lines, 6 on a page Character, Telugu Condition, slightly injured Appearance, old Mode of writing, fair but full of mistakes

Begins on fol 38*a* of the ms described under D No 319

Complete

A small poetical work giving details of 120 gōtrās in Vaisya community probably forms a part of Kanyākā purānam Author is not known

Beginning

సీ ఏదిగోత్రంబన నేది తపస్థాన
మేది దేవస్థాన మేది చెరువు
ఎవ్వాడు బ్రహ్మర్షి యేమిదానంబులు
నెవ్వాడు వైశ్యర్షి యెంతలపము
ఎంత సుక్షేత్రంబు లెన్ని యఖండంబు
వర్ణనీయము ప్రవర వరుస నొద్ది
నగరంబు వారికి మిగులంగ దగులమై
యలరుంచు నయ్యాగ మాం వాళ్లు

* * * *

End

వ ఇవ్విధంబున నూట యిబ్బంద్ర గోత్ర నామాంకితంబులు వినిన వ్రాసినం జదివి నన్నరులకు నాయురారోగ్యైశ్వర్యంబులు సంభవించు ఈ యాఖ్యానంబు పుణ్యతీర్థాది ప్రతి వత్సరంబులం జదివించి తమ తమ గోత్రాది ద్వాదశాంకంబులు విని భక్తి పురస్సరంబుగఁ బూజించి నట్టి వైశ్యశ్రేష్ఠులకుం బుత్ర పౌత్రాభివృద్ధియు, ధనసమృద్ధియుం గలిగి యగ్నిష్టోమాది యాగఫలంబులు సిద్ధించునని శాలంకాయన మహామునీంద్రుం డానతిచ్చిన విని యావైశ్యులు సాష్టాంగ నమస్కారంబు లాచరించి సంతుష్టాంతరంగులై యుండిరంత.

(వి-గి)—

సమగ్రము వ్రాఁత తిన్ననిదే తప్పులు చాల గలవు శైథిల్య గ్రంథపాతములు లేవు

వైశ్యులలో నూటి ఇరువండ్రు గోత్ర మూలపురుషుల వృత్తాంతమును బద్య రూపముగా నిందుఁ జెప్పఁబడినది ఈ మూలపురుషులు వాసవీ కన్యతో నగ్నిప్రవేశము చేసినారు ఇది కన్యకాపురాణమున భాగమేమో తెలియదు దీని కర్త పేరిందుఁ గానరాదు

No. 2649. వైశ్యగోత్రాది వృత్తాంతము

VAIŚYAGŌTRĀDIVRTTĀNTAMU

Substance, palm leaf Size, 16¾ × 1⅜ inches Pages, 31 Lines, 6 and 7 on a page Character, Telugu Condition, slightly injured Appearance, old Mode of writing, fair but full of mistakes

Begins on fol 103*a* of the ms described under D No 318

Complete

Same as above

(వి-గి)—

సమగ్రము వ్రాఁత మంచిది తప్పులు కుప్పలు శైథిల్య గ్రంథపాతములు గలవు పూర్వము వలె

ఇందలి గ్రంథాంతరములను డి. నె 318 రున జూచునది.

No. 2650. శేషార్యోదాహరణము

SĒSĀRYŌDĀHARANAMU

Substance, palm leaf Size, 18 × 1½ inches Pages, 10 Lines, 6 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 20*a* of the ms described under D No 2630

Complete

Same as that described under R. No. 126*c*

Beginning

శా. శ్రీ నల్లందిగళ్వన్వవాయ మవనికా జెన్నొందు నే వంశమం
దానారాయణ జియ్యరం చనఁగఁదా నారాయణుం డుద్భవం
బైనాఁడందు దెలుఁగు తిర్మలసుధీ పాథోధిచంద్రుండు దా
నానూనస్థిరకీర్తి శేషఘనుఁడు డుద్యద్ధర్మపార్యుఁడై

End

క. వెలఁగు నుదాహరణం బిది
నలసన్నిభ బాలకవి యనంతయ నీకై
వెలయించె దీని గైకొను
మలఘు సమున్మేష ! తిరుమలార్యుని శేషా !

(వి వి)—

సమగ్రము వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
నల్లందిఘళ్ వంశమువాఁడైన శేషాచార్యుని వైదుష్య సంపత్ప్రశంసాపరమైన యుదాహరణ కావ్యమిది ఇది ఆర్ నెం 126 (c) రున పఠ్ఠితము
ఇందలి గ్రంథాంతరములకు డి. నె 2630 రున జూచునది

No. 2651. శ్రీరంగము కైఫియతు

SRĪRAṄGAMU KAIFIYATU

Substance, paper Size, 12¼ × 7⅞ inches Pages, 52 Lines, 18 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair but not free from mistakes

Begins on fol 153*a* of the ms described under D No 1737

Complete

This is a prose Version of the Sanskrit Srirangāmahātmya from Brahmāndapurānamu

Beginning

శ్రీరంగమహాత్మ్యం దశాధ్యాయం యొక్క కయిఫీతు.
శ్రీ నారదః॥ ఈశ్వరులను అడిగెను సకల దేవతలకు ఆదిదేవుడుగా నుండబడిన త్రినేత్రమూర్తిగా వుండబడ్డవు వంటివారికి యీ కథ్యాల్లు లోకాలలోనున్నా వుండ బడ్డషువంటి పుణ్యతీర్థాలు పుణ్యక్షేత్రాలు గంగముఖ్యాలైన నదులు

End

ఇతి శ్రీరంగమాహాత్మ్యే బ్రహ్మాండపురాణే మహేశ్వర నారద సంవాదే దశమో ధ్యాయ యీ దశాధ్యాయం పురాణం యీ రంగస్థళంవారు అయిన శ్రీరంగ నారాయణజీయరు, పరాశరభట్టరు, వాధూలక దేశికరు, వేదవ్యాసభట్టరు ఉత్తమనంబి వీండ్లు అయిదుగురున్ను శ్రీనివాసయ్యంగారు అనే వైష్ణవబ్రాహ్మణ్ని నిర్ణయించి పురాణార్థ ప్రకారం చెప్పగా వ్రాసినది

గుమాస్తా నిట్టలనాయన

(వి-వి)—

సమగ్రము వ్రాఁత బాగుగా నున్నది. స్పష్టము కాదు శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది బ్రహ్మాండ పురాణమందు దశాధ్యాయ పరిమితమైయున్న శ్రీరంగ మాహాత్మ్యమునకుఁ దెలుఁగు వచనము

No. 2652. సింహాళద్వీపపు కైఫియతు

SĪMHALADVIPAPU KAIFAYOTU

Substance, paper Size, 12½ × 8 inches Pages, 88 Lines, 24 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing fair but not free from mistakes

Begins on fol 167 of the ms described under D No 1031 Complete

An account of the subjugation of Simhaladwipa (Ceylon) by Rajāh Pedakrsnappanāyadu the then ruling king of the Pāndya Dēsa and son of, Rajah of Madura Viswanāthanāyadu The King of Khandi rebukes in his Court the Pandyan King for having fought with and killed his (Khandi) ally, Tumbiccināyadu of Paramagudi who used to plunder the Pandyan Kingdom in spite of his being severely warned

The Pandya King therefore marched against the King of Khandi and defeated him The King of Khandi having left no issues the Pandyan King cornated his own brother-in law Vijayagopalanayadu as King of Simhala bwipa (Ceylon), the capital of which, was then Khandi The Pandyan King is also said to have afterwards on his return subdued Ramārāju of Malayalam (Malabar) and the Kings of Cochin, Kallikota etc ,

"Taylors account of this is printed in Madras journal VIII 51 of July 1838"—these pencil notes of Mr Brown appear at the beginning of the work

This is printed in Government Oriental Mss Library Bulletin, Vol II, No 1

Beginning

ఆదియందు పాండ్యదేశానకు రాజైన రాజా విశ్వనాథనాయనిగారి కొమారుడైన రాజా పెద్దకృష్ణప్ప నాయడు రాజ్యపరిపాలనం చేస్తూవున్నప్పుడు వర్ష సహస్రం గుఱ్ఱకట్టి తుంబిచ్చి నాయడని వ్యాకరిపాళయప్పట్టు ఆ తుంబిచ్చి నాయడనేవాడు పరమగుడిలో కోటవేసుకొని ఆ రాజ్యమంతా కట్టుకొని పాండ్యదేశం చోళదేశంలో సరిపోయినట్టు కొళ్ళపెట్టి చిల్లర చేస్తున్నుండగా

End

ఆ మేరకు తొండమానుడి శిమఃగోవచ్చి వున్న ఖండిరాజు మామలను రమ్మని వ్రాసి సంపించిన ప్రకారంవారు తెచ్చిన పదార్థములన్నియున్ను యెత్తించుకొని నూ గమీపం అయిదుఘడియల ధూరం కోవానూళ్లో వచ్చిదిగి మేము తమ సమక్షమానికి వచ్చి భేటి తీసుకొనేటప్పటికి మేఘు నడుచుకోగల మగియాదలు యేప్రకారం యేప్రకారం నడిచివస్తున్నదో ఆ ప్రకారం నడదగ్గ సంగతులకు వ్రాసిపంపించమని స్థానా

(వి-వి)—

అసమగ్రము వ్రాతచమంచిది తప్పులు లేవు శైథిల్యము గలదు గ్రంథపాతములు లేవు

పాండ్యదేశాధీశ్వరుడును, విశ్వనాథ నాయనివారి కుమారుడునయిన, రాజా పెదకృష్ణప్ప నాయనివారు, పరమగుడిలో కోటకట్టుకొని రాజ్యమేలుచున్న తుంబిచ్చి నాయని తర్వాత, ఖండిరాజును (సింహళపు రాజు) జయించుట మొదలగు చరిత్రాంశ మిందు చెప్పబడినది వాడుక తెలుగు రచనమున నీ గ్రంథము గలదు

ఇందలి గ్రంధాంతరములను డి నె 1031 రున జూచునది

మదరాసు గవర్నమెంటు ఓరియంటల్ లైబ్రెరీ బులిటిన్ వాల్యుము నెం 1 లో ముద్రితమైనది

No 2653. సింహళద్వీపపు కైఫీయతు.

SIMHALADVĪPAPU KAIFIYATU

Substance, palm leaf Size, 13¾ × 1 inch Pages, 96 Lines, 4 and 5 on a page Character, Telugu Condition, slightly injured Appearance, old Mode of writing fair but not free from mistakes

Incomplete

Same as above.

(వి-వి)—

అసమగ్రము వ్రాత చిన్నదిది తప్పులున్నవి. శైథిల్యము గలదు గ్రంథపాతములు లేవు పూర్వము వోలె

No 2654. సిద్ధేశ్వర చరిత్రము

SIDDHEŚVARA CARITRAMU

Substance, Paper Size, 9¾ × 9¼ inches Pages, 72 Lines, 29 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing not good and not free from mistakes

Incomplete.

This work otherwise known as Pratāpacaritra is one of the most valuable and authoritative historical works in Telugu Literature dealing

with Kakatiyas The author Kasi Sarvappa of Ātrēyagōrta is the author of this dwipada The author gives some interesting details of his family

Beginning

శ్రీ సదాశివమూర్తి చిరతర కీర్తి
భాస వనుత కృత్తివాసుమహేశ
కరుణాకరా భవ కలకంఠ శర్వ
గిరిశ మృత్యుంజయ గీర్వాణ వంద్య

* * * *

పావనాత్మక మిమ్ముఁ బ్రస్తుతించెదను
సిద్ధ మాహాత్మ్యంబు చెప్పంగ దలఁచి
సాధ్యంపు ద్విపదలఁ జగ్గింతు సుజన
హృద్యమై సద్విజ చోద్యమై భక్త
వేద్యమై పమథ కృతాద్యమై తనరి

* * * *

గాన శ్రీ సిద్ధేశు ఘన మహత్త్వంబు
వీనుల కింపుగా వినుపింతు వినుఁడు

* * * *

మద్వంశ వరులను మాన నీయులపు
విద్వద్గరిష్ఠుల వినుపింతు వినుఁడు
ఆశ్వలాయన శాఖ యందుద్భవించి
శాశ్వతైశ్వర్య సజ్జనగరిష్ఠుండు
ఆత్రేయ గోత్రజుం డమల సద్గుణుఁడు
గోత్ర ధీరుఁడు బ్రహ్మకుల సంభవుండు
కాశి మల్లనమంత్రి ఘనకుమారకుఁడు
వాసికెక్కిన యట్టి వంశవర్ధనుఁడు
బయకారములు పెక్కు పద్య కావ్యములు
నయము మెప్ప జెప్పిన నాగరికుండు
శివపద ధ్యానైక చిన్మయాత్మకుఁడు
శైవ శాస్త్రాగమ సారానుభవుఁడు

* * * *

వీరణార్యుఁడు బోధ విద్యాధికుండు
అంవగ్రజుండు సర్వప్పను వాఁడ
వాందుగ నుండుదును బోలికొండ సీమ

ఆజన్మ ప్రభృతి నటూ జన్మ భూమి
తేజంబులకుఁ దల్లి ధృతిఁ జెర్వుపల్లి

*　　*　　*　　*

End

పదునాలుగేండ్లకుఁ ౭ర రాష్ట్రిభాష
లదవదవదకను నన్ని దేశముల
అక్షర సంజ్ఞలు నను వోందనేర్చి
దక్షత నీతియు ధర్మవర్తనము
భోజుఁడై

ఇటుపైనీ క్రింది వ్రాఁతగలదు —' ఈవల మాతృక పుస్తకంలో బొత్తిగా తాటాకు శిథిలమై పోయినది గనుక వేరే వఖ ప్రతివచనకావ్యాం పుస్తకం ప్రథమ భాగం బొత్తిగా తాటాకులు శిథిలమై అంత్యభాగములో ఉన్న కొన్ని అక్షరాలు శిథిలమైనది అందులో అంతి భాగం ఉఁడే అక్షరాలు వ్రాసినాను పోయిన అక్షరాలకు అక్కడక్కడ జాగా విడిచినాను "—

సిద్ధేశ్వరుని సహస్రదళంబుల బూజించి పద్మాక్షీదేవి నిత్యమహోత్సవంబు గావించు టయు విప్రభోజనంబు　　సమేతుండై ఏక శిలానగరంబుపై విడియుటయు

*　　*　　*　　*

End

క్రమక్రమంబున యీనరపతి రాయలతో పోరంజాలక తన భూములు ఆనకు లోనుగాక మరల బడుటవిని ఢిల్లికిపోక నరపతి రాయలతోగూడి సంధిచేసుకుని నరపతి రాయలకు అప్పణంబులు నడుపుటయు ఇటీవల ఏకశిలానగరంబు డిల్లీసుల తానివారు తన

(వి-వి)—

అసమగ్రము వ్రాఁత మంచిదిగాను తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు చాల గలవు

ఇందు తొలుత సిద్ధేశ్వరచరిత్రమను ద్విపద గ్రంథము కాకతీయరాజవంశవర్ణ నాత్మకమగు గ్రంథముగలదు. దీనికే ప్రతాపచరిత్రమని నామాంతరము ఆత్రేయ గోత్రుఁడు ఆశ్వలాయనశాఖీయుఁడును నగు కాసె సర్వప్పదీనికిగర్త ఆతనివంశవృత్తాం తాదికముదాహృత గ్రంథ భాగమునుబట్టి గుర్తించునది సోమదేవరాజీయమను పేర కూచిమంచి జగ్గకవిరచితముగా వినఁబడు ఆర్. నె 523 రుగల చరిత్రగ్రంథము దీని వంటిదే యుండురు అది సమగ్రముగా దొరకుటలేదు

అసమగ్రముగానున్న సిద్ధేశ్వర చరిత్రమునకుఁ బిదపఁ గాక తీయచరిత్రమే వచన రూపముగా నిందు కొంతగలదు.

No. 2655. సురపురరాజవంశావళి

SURAPURARĀJAVAMŚĀVALI

Substance, papeı Sizo, 12 × 8½ ınches Pages, 95 Lınos, 20 and 21 on a page Charactor, Tolugu Condıtıon, slıghtly ınjured Appearance, very old Mode of wrıtıng, faır but not freo from mıstakos

Complete

Thıs ıs a hıstorıcal work of great value dealıng wıth the kıngs of Surapuram ın Telengāna The author Śılam Venkata Raghava Kavı has also wrıtten Sampatkumārıyam at the ınstance of Kōsala Venkata-sāwmı vıde ıntroductary portıon of tho above work)

Beginnıng

సంపత్కుమారీయం అనే గ్రంథంలోనివి
దీనిపేరే వెంకటవిలాసం అని అంటారు
వివరం కింద వ్రాస్తాను —

శా శ్రీరామామణి పీఠికా మహిత శేషీ చ ద్రశాలాయిత
స్ఫోనిస్సిర్మలనాథ శౌరిసుకవి వ్యూహార్తి సంహారి వి
స్ఫారాపత్తటినీ నిరోధిత స్వపత్యాధో జనా ప్రాప్తిచే
మీరం దీరముంజేర్చి నన్ననిశము న్మెచ్చి పాలించుతన్ ॥

* * * *

శా శ్రీలక్ష్మీ కరశాఖ్యరత్నను సముజ్జృంభద్య శోరాజ గో
పాలస్వామి భజనస్కదంకితముగా వాటించి రాణింపు మీ
శీల శ్రీ కవి సింహవంశవిలసత్ క్షీరాబ్ధి సంపూర్ణ స
త్సాలా వేంకట వీరరాఘవకవీంద్రా సాంద్రతేజో నిధీ ॥

ఈ రాజ్యంలో ప్రథమశాఖ కాండవ (కాణ్వ ?) బ్రాహ్మణులు నిండాకద్దు సురపురం గుడిగుంట సంస్థానములో సుజాముదార్లు మొదలయినవారు ముఖ్యులుగనుక తమకు వేరే గురువు ఉండవలయునని ప్రయత్నంచెయ్యగా వెంకటప్ప నాయని కాలంలో వక బ్రాహ్మడు ఈ మతంవారు ఉడిపికిపోయి అక్కడ ముద్రా ధారణం అయి యత్యాశ్రమం తీసుకునినందుకు వారికిపేరు మాధవతీర్థులు అని కర్గెను

* * * *

End ·

మరికొన్ని దినములకు చెన్నపట్నంపరియంతరం కొండపల్లు ఫిరియాదిచేసి కాగిత పత్రాలు చెన్నపట్నంలో ఉండే కమిటి జీవనరావు అనేవారు ప్రథమశాఖ అట్టివాడి

పరంగా కాగితాలు చేయించుకవచ్చి మన్రోలు దొరగారికి యిచ్చి ముద్రలతో బిరుదావళులు విడిపించుకవచ్చిరట, అది ప్రభృతి యివతల సంచారం పోవడం లేదు ॥

Colophon

ఈ ప్రకారం ఉండేది సురపురం సంస్థానం కైఫీయతు సంపూర్ణం ॥

(వి-వి)—

సమగ్రము వ్రాతమంచిది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములుగలవు

కల్బుర్గా, కృష్ణలకును, కర్నూలు, బిజాపూరులకును నడుమనున్న సురపురస్థానపు చరిత్రమిందు వర్ణింపఁబడినది సురపురరాజ్యమేలిన ప్రభువులఁగూర్చియు మఱికొన్ని యితర విషయములఁగూర్చియు లోక ప్రతీతినిబట్టి గ్రంథాంతరములఁబట్టి సమకూర్పఁబడిన చరిత్రమిది

ఇందు శీలము వేంకటవీరరాఘవకవి తనకాశ్రయుఁడగు కోసల వేంకటస్వామి కోరికప్రకారము ఆతని కంకితముగా రచించిన 'సంకత్కుమారీయ'మను గ్రంథము నవతారికా పద్యములుదాహరింపఁబడినవి ఇది విలువగల చరిత్రగ్రంథము

No 2656 సురపురరాజవంశావళి

SURAPURARĀJAVAMŚAVALI

Substance, paper Sizo, 12¼ × 7¾ inches Pages, 76 Lines, 22 and 23 on a page Character, Telugu Condition fair Appearance, old Mode of writing good but not free from mistakes

Begins on fol 133*a* of the ms described under D No 551

Same work as the above

Complete

(వి-వి)

సమగ్రము వ్రాతమంచిది తప్పులున్నవి శైథిల్యగ్రంథపాతములులేవు

పూర్వవర్ణితమేకాని, అందలి విషయమునందుఁ గొన్ని లోపించినవి

No 2657 హైదరు చరిత్ర.

HAIDARUCARITRA

Substance, paper Size, 12⅞ × 8 inches Pages, 165 Lines, 25 and 26 on a page Character, Telugu Condition fair Appearance, old Mode of writing, good and almost free from mistakes

Incomplete

The following note of Mr C P Brown is found at the beginning of the ms

" The memoir of Hyder and Tippoo was written in Marata from which the present Telugu Translation was made at my desire I prepared and printed an English translation, made from Marata The present Telugu version also should be printed

C P Brown,
April 1855,

" This I present to the College" Telugu At the end of the ms the following pencil note appears

" షరా.—ఇక్కడ యింకా కొంచెం మతలబు వుండవలెను అయితే మహారాటా కైఫియ్యతు పుస్తకములో అంతమట్టుకే వ్రాశియున్నది " 21s June 1848

Beginning

పూర్వమందు మొగలాయీ తాలూకా శిరానుబాకు దాఖలు వుండెను కొల్లారు వగయిరా పరగణాలు శిరాకిందివిగా ఉండెను పతే నాయకు-బహాదరునాయకు అనే యిద్దరు అన్నదమ్ములు పయినవ్రాసిన కొల్లారు వగైరా పరగణాలలోవుండిరి శిరా సుబా—కురాడీ మహమ్మదుఖా అనే ఆయిన చేసుకుంటూవుండెను

End

అటు తర్వాత యింగ్లీషువారి సయిన్యపుసరదారు అరను బహదరు సయిన్యం సమేతువెళ్ళి కనమమీదికి వస్తూవున్నాడు వర్తమానం తెలిసినదున మాఘశుద్ధ రోజునవెళ్లి మద్దూరు తాలూకా బెల్లూరుదగ్గరఁగి అక్కడినుంచి గుర్రాలసయిన్యం శిలేదార్లు బారు ఫిరంగులు మొదలయినవి దరోబస్తున్న మీరు మొయినుద్దీను పూర్ణయ్య మరి కొందరు మీరు మీరా మొదలయినవార్లనున్ను హుదిదుర్గం దగ్గిరికి పంపించెను ఇంతలో కొడకు దేశం ఆ ప్రాంత్యములకు యింగిలీషువారి సయిన్యం వచ్చినది అని విని

" షరా —ఇక్కడ యింకా కొంచెం మతంబు వుండవలెను అయితే మహారాటా కైఫియ్యతు పుస్తకములో ఆ తమట్టుకే వ్రాశియున్నది "

(వి-వి)—

అసమగ్రము. ఆదినుంచి చతుర్థాశ్వాసమునఁ గొంతదాక గలదు తుదిపట్టు కొంచెము తక్కువ వ్రాఁతచక్కనిది తప్పులులేవు శైథిల్యగ్రంథపాతములులేవు ఈ ప్రతి విలేఖనము 1848 వ సం॥ జూను నెల 21 వ తేదికి ముగిసినది

బహాదరు టిప్పులచరిత్ర తమ కోరికమీఁద మహారాష్ట్రము నుండి తెలిఁగింపబడెననియు మహారాష్ట్రమునుండియే తాము ఒక యాంగ్లేయ భాషా పరివర్తనమునుచేసి యచ్చొత్తించితిమనియు, ఈ తెలుఁగు ప్రతికూడ ముద్రింపదగినదనియు గ్రంథాదిని బ్రౌనుదొరగారు వ్రాసియున్నారు ఈ గ్రంథము వాడుక భాషలోనున్నది